కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 23, మార్చి 2024 | 16 పేజీలు

## పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన



- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి
- అన్ని రకాలుగా శిక్షణ ఇప్పించండి
- డిఫరెంట్ జాబ్స్‌పై అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త: ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థల్లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 05 : 05

# పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ





- కాకా మనవడిని ప్రకటించిన ఢిల్లీ పెద్దలు
- తాత వారసత్వాన్ని నిలబెట్టాలని ఆరాటం
- కాంగ్రెస్ శ్రేణులతో వెల్లివిరుస్తున్న ఆనందం

గోదావరిఖని, ప్రభాతవార్త: పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం (ఎస్సీ రిజర్వుడు) అభ్యర్థిగా కాకా మనవడు గడ్డం వంశీకృష్ణ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. కేంద్ర మాజీ మంత్రి ఉమ్మడి రాష్ట్రంతోపాటు దేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న స్వర్గీయ జి.వెంకటస్వామి మనవడిగా గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేయడం వల్ల ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా యువకులు అత్యంత ఉత్సాహంగా వంశీకృష్ణ రాకకై ఎదురు చూస్తున్నారు.

2లో..



2 లో..

## మత్తులో యువత చిత్తు

- గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు
- ఇతర జిల్లాల నుండి సరఫరా
- పాఠశాల, కళాశాలల, విద్యార్థులే లక్ష్యం
- మత్తులో విద్యార్థినిలను వేధింపులు
- 10 మంది విద్యార్థినిలు మత్తు పదార్థలకు బానిసలు
- కొందరు ముఠాగా ఏర్పడి విద్యార్థినిలచే హైద్రాబాద్‌లో వ్యభిచారం చేస్తున్నట్లు సమాచారం
- డబ్బులకై తల్లిదండ్రులపై దాడులు
- పెడదారినపడుతున్న యువత
- గంజాయి కట్టడిలో పోలీసుల వైఫల్యం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : విద్యార్థులు, యువత యుక్త వయస్సులో విద్యాబుద్దులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుంటుంబానికి, పట్టణానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీళ్ల మాత్రం మత్తు పదార్థాలకు బానిసై అగాయిత్యాలు, ప్రేమ వ్యవహారాలు, తల్లి దండ్రులపై దాడులు చేస్తున్నారు. కొందరు విద్యార్థులైతే గంజాయికి బానిసై చెడిపోవడం, రోమియో వేషాలు వేస్తూ మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేధిస్తూ, చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు చేస్తున్నారు.

## మంచినీటి సరఫరా జరిగేలా కార్యాచరణ చేయాలి

- వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రాబోయే వేసవి కాలంలో సమృద్ధిగా మంచి నీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి, దాని అమలుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి రాబోయే వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

- సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలో ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేల అధికారుల కృషి చేయాలని జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు.

16లో...



# మత్తులో యువత చిత్తు

**మొదటి పేజీ తురువాయి..**

అంతే కాకుండా ఆడపిల్లలు మత్తుకు బానిసై అనేక రకాల కార్యకలపాలకు పాల్పడుతుండడంతో పాటు జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా చిన్న పెద్ద ఆడ,మగ అనే తేడా లేకుండా చిన్న ఆడపిల్లలకు కొందరు ముటాగా ఏర్పాడి మత్తు పదార్థాలకు బానిసలు చేసి హైద్రాబాద్‌లో తీసుకెల్లి వ్యభిచారాలు చేయిస్తున్నారంటే జగిత్యాల జిల్లాలో గంజాయి , మత్తు పదార్థులు ఎంత విచ్చల విడిగా వాడుతూ ,మత్తులో ఎంత వరకు చిత్తయినారో అర్ధం చేసుకోవచ్చు.కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణలను పడుతూ కేసుల పాలై కుంటుంభ సభ్యులను పోలీస్ స్టేషన్‌ల చుట్టు తిప్పుతున్నారు. కాగా సుమారు గత రెండు సంవత్సరాలనుండి యువతతో పాటు, విద్యార్థులకు అలవాటు చేసి 8వ తరగతి చదువుతున్న ఆడపిల్లలకు మొదట చాక్లెట్లలో పెట్టి అలవాటు చేయడంతో వారు గంజాయికి బానిసైనారు. కొంత కాలం నుండి జగిత్యాల పట్టణంలోని ఓ ముటాతో పాటు , చల్‌గల్‌కు చెందిన ఓ ముట సభ్యులుగా ఏర్పాడి ఈ దురాఘతానికి పాల్పడుతున్నట్లు సమాచారం, అందులో భాగంగానే సుమారు 10 మంది మైనర్ ఆడపిల్లలకు గంజాయి. ఓడ్క మత్తు పదార్థాలను అలవాటు చేసి హైద్రాబాద్‌కు తీసుకెల్లి వ్యబిచారం చేయిస్తున్నారన్న సంఘటన నాలుగు రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అలవాటు చేయడంతో గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్,ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, బోదన్ తదితర ప్రాంతాలనుండి ఎక్కువగా గంజయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘ పెట్టడంతో మద్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మద్య కాలంలో మల్లి గంజాయి సరాఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. 8వ తరగతి పిల్లల నుండి మొదలు కొని ఆడా, మగా అని తేడా లేకుండా , ఇంటర్, డిగ్రి విద్యార్థుల వరకు అనగా 12 నుండి 25 సంవత్సరాల యువకులు గంజాయి మత్తుకు భానిసై తూగుతున్నారు. కాగా జగిత్యాలలో 5 మున్సిపాల్టిలతో పాటు 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలోని ప్రతి మండలంలో గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రి కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్య గుడి, పోచమ్మవాడ, మిషన్ కౌంపౌండ్, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్డు, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్యే ట్రాక్, ఉరి చివరి ప్రాంతాలు, చెట్ల పోదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మధ్యహ్నాం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. అంతే కాకుండా కొన్ని రోజుల నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, గొలపల్లి,ఇబ్రహింపట్నం, వెల్కటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ తో పాటు, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో అడ్డాలు వేసి గంజాయి సేవిస్తుంటారు.అంతే కాకుండా గత నెలలో గొల్లపల్లి మండలంలో 13 కిలోల గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకోని యువకులపై కేసు నమోదు చేసిన సంఘటన తెలిసిందే. అయిన గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్, గొల్లపల్లి చుట్టుపక్కల గ్రామాలలో విచ్చల విడిగా క్రయా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం, మండలంలోని రాఘవపట్నం గ్రామంలోని యువకులు హుక్క మిషన్ అన్‌లైన్‌లో తెప్పించుకోని గంజాయి పోగను సేవిస్తున్నారంటే ఎంతవరకు విచ్చల విడిగా గంజాయి గ్రామాలలో దోరుకుతోందో అర్ధం చేరుకోవచ్చు. అంతే కాకుండా జగిత్యాలలో ప్రతి ఇంటర్ డిగ్రి , పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినిలు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దోరికే వైట్‌నర్, దగ్గు సిరఫ్‌లు తాగుతున్నారు. మొదట విద్యార్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంట వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కొని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి ఆ గంజాయి త్రాగే వరకు తన మనసు తన అదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో , బయట ఘర్షనలు పడుతుంటారు. ఇంట్లో తన తండ్రి దుభాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దాలు చేపుతూ డబ్బులు ఇంటి నుండి తీసుకేల్తు గంజాయి కొనుగోలు చేస్తు జల్సాలకు అలవాటు పడుతున్నారు. కొంత కాలం క్రితం జగిత్యాలలోని కరీంనగర్ రోడ్డులో ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి తన వాహనం పై వెల్లి దరూర్ క్యాంపులో ద్వీచక్ర వాహన దారునిపై దాడి చేసి డబ్బులు తీసుకోని ద్వీచక్రవాహనాన్ని తీసుకేల్లినాడు,ఇప్పటికి అవాహనం అచూకి లభ్యం కాలేదు.లీఫ్ట్ అడిగిన వ్యక్తి మత్తులో ఉన్నట్లు ద్వీచక్ర వాహన యజమాని పేర్కొనడం గమనార్హం. అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డు ఫైవేల్లుచున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్థించడం, ఘర్షణలకు దిగడం జరుగుతుంది. వారి వారి ఇండ్లలోకి రాత్రి 12, నుండి 2 మద్య వెల్లడం జరుగుతుంది. ఇంట్లో మందలిస్తే ఘర్షణలు చేయడం తల్లిదండ్రులపై దాడులు చేయడం, కర్రలతో, రాడ్లతో దాడి చేయడం జరుగుతుంది, అడిగిన కాడికి డబ్బులు ఇవ్వాలి లేదా దాడి చేయడం లేదా అత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరుగుతుంది. దీంతో చేసేది తల్లి దద్రులు డబ్బులు ఇవ్వవలసి వస్తుంది. జగిత్యాల జిల్లాలోని ఇబ్రహింపట్నం మండలంతో పాటు అన్ని మండలాల్లో పాఠశాల, కళాశాలలోని విద్యార్థులు, యువకులు గంజాయికి భానిసై అ మత్తులో కళాశాల, పాఠశాల విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనటలు ఉన్నాయి. గంజయి సరఫరా ఇతర ప్రాంతాలనుండి విచ్చల విడిగా సరఫరా అవుతున్న నిఘ వ్యవస్థ,పోలీసు వ్యవస్థ ఎందుకు అరికట్టలేక పోతుందని పలువురు విమర్షిస్తున్నారు. గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాసనౌ అవుతుందని దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి భానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని, వారి కుటుంభాలు అస్థవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొదరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. జిల్లాలో పాఠశాలలో, ఇంటర్, డిగ్రి కళాశాళలో కమిటిలు వేసి విదార్థులపై నిఘా పెడితే కోంత వరకైన గంజాయి వాడకం నిరోదించవచ్చు. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారులు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయిని అరికట్టాలని, జిల్లాలో విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకో ని యువతను,విద్యార్థులను, అడపిల్లలను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.

## జిల్లాలో గంజాయిని కట్టడి చేస్తాం
## ఆడపిల్లలు సేవిస్తున్నట్లు ఎలాంటి ఫిర్యాదు రాలేదు
## సన్ ప్రీత్ సింగ్, జగిత్యాల జిల్లా ఎస్పీ



జగిత్యాల జిల్లాలో గంజాయి,మత్త పదార్థాలు సరఫరా అవుతున్నాయని సమాచారం మేరకు గత నెలలో గొల్లపల్లి మండలంలో 13 కిలోల గంజాయి,మత్త పదార్థాలను పట్టుకొని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.అలాగే జిల్లాలో ఎవరైనా గంజాయి సరఫరా చేసి విక్రయాలు చేసినా ఎవరైనా సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని యువత, విద్యార్థులు, గంజాయికి బానిస కావద్దని జిల్లాలో ఎక్కడైనా రవాణా,క్రయవిక్రయాలు చేస్తున్నట్లు తెలిసినా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.జిల్లాలో ఆడపిల్లలు గంజాయి సేవిస్తున్నట్లు ఎలాంటి ఫిర్యాదు మాకు అందలేదని పేర్కొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

**మొదటి పేజీ తురువాయి..**

1989 నుంచి వరస విజయాలతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రమేయం లేకుండా ముందుగానే ఏడు అసెంబ్లీ టికెట్లను కాకా తన దగ్గర ఉంచుకొని ఆయన ఇష్టమైన వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించే వారు. ఒక్క మాటలో చెప్పాలంటే జి.వెంకటస్వామి మాట నూటికి నూరు శాతం నడిచేది. అంతేకాక అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా ఆయన చెప్పిన వారికి మాత్రమే టికెట్ లభించేది. స్థానికంగా ఘనమైన పట్టు కలిగిన వెంకటస్వామి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో కూడా మంచి సంబంధాలు కలిగి ఉండేది. అందుకే ఆయన కేంద్ర మంత్రి వర్గంలో జౌళి శాఖ, కార్మిక శాఖ మంత్రిగా కొనసాగారు. అంతకు ముందు వెంకటస్వామి రాష్ట్రంలో కూడా కార్మిక శాఖ మంత్రిగానే గాకుండా పిసిసి అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. అప్పుడు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా గాంధీకి దగ్గర సంబంధాలు కలిగి ఉండేది. అందుకే ఆయన ఎఐసిసి వర్కింగ్ కమిటీ సభ్యునిగా కూడా కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పదవీ బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో ఒక పట్టు కలిగిన జి.వెంకటస్వామి దేశ అధ్యక్షులుగా అయ్యే అవకాశం కూడా తృటిలో తప్పిపోయింది. రాజకీయంగా ఎంతో పేరు ప్రతిష్ట సాధించిన ఆయన ఆశయాలు సాధించాలని వంశీకృష్ణ ఆరాట పడుతున్నారు. రాజకీయంగా ప్రతిష్టాత్మకంగా ఉండి దాదాపు ఆరు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి అరమరకలు లేని ఉత్తమ రాజకీయ చరిత్ర కలిగిన జి.వెంకట స్వామి రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకోవడమే గాకుండా ఆయన



అడుగులో అడుగులు వేస్తూ ఆయన అనుభవించిన రాజకీయ వారసత్వాన్ని పొందాలని గడ్డం వంశీకృష్ణ ఆరాట పడుతూ ఆయన వారసత్వాన్ని ప్రజలలో నిలపాలని ఆకాంక్షిస్తున్నారు.

# పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన



**మొదటి పేజీ తురువాయి..**

శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వారధి సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో నిరుద్యోగ యువతకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, దీంతోపాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారధి సొసైటీ కార్యక్రమాలను మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. జిల్లాలో అనేక పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ఐటి టవర్ ఉందని తెలిపారు. ఇందుకు పరిశ్రమల జీఎం, వారధి సొసైటీ కలిసి నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకు వారికి సమగ్రంగా శిక్షణ అందించాలని, ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అనుగునంగా మరోచోట లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక వసతులు ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలని తెలిపారు. అలాగే మూడు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో డిఫరెంట్ ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పకడ్బందీగా కల్పిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకం కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ చైర్మన్‌గా, కన్వీనర్‌గా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ జి.ఆంజనేయులు, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, డీఈఓ జనార్ధన్ రావు, డిఐసి జీఎం నవీన్‌కుమార్, మెప్మా పీడీ రవీందర్, డిఆర్‌డిఓ శ్రీధర్, ఎస్సీ డెవలప్మెంట్ డిడి నతానియల్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ కిరణ్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా జరిగేలా కార్యాచరణ చేయాలి

**మొదటి పేజీ తురువాయి..**

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి రాబోయే వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్ట్యా తాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలని, చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువగా చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పక్కా ప్రణాళికతో మనం చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో ఉన్న త్రిపి వార్డు, మున్సిపల్ వార్డులు, చివరి హ్యాబిటేషన్ వరకు తాగునీటి పరిస్థితిపై మండల ప్రత్యేకాధికారులు, మండల పంచాయతీ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, క్షేత్ర స్థాయిలో పర్యటించి, వాస్తవిక నివేదికను మంగళవారం సాయంత్రం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో తాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో ప్రతి వార్డు ఒక ప్రత్యేక అధికారిని కేటాయిస్తూ నీటి సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రణాళికబద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మండలాల వారీగా తాగునీటి సరఫరా స్థితిగతులపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఈఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, డిఈఈలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిఓలు, ఎఈఈలు తదితరులున్నారు.



## చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



ఇబ్రహీంపట్నం, మార్చి 22, ప్రభాతవార్త:-

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులో గల గండి హనుమాన్ ఆలయం వద్ద ఉన్న అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం సోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కోరులో 69,000 వేల రూపాయల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించినట్లు ఎస్సై వివరించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

-తహశీల్దార్ ప్రసాద్

ఇబ్రహీంపట్నం, మార్చి 22, ప్రభాతవార్త:-

ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం తహశీల్దార్ ప్రసాద్ అన్నారు. లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం మండల కేంద్రంలో ఓటు హక్కుపై ర్యాలీని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఓటు శాతాన్ని పెంచాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ అనురాధ, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, ఉపాధ్యాయులు చిన్నయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు**

**100 రోజులు పరిపాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.జగిత్యాల అర్బన్ గోపాల్‌రావు పేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు దావ తిరుపతి ,వారి ఆధ్వర్యంలో 50 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పెరకపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు అలాగే తిప్పన్నపేట గ్రామ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉపసర్పంచ్ బొడ్డు బుచ్చన్న,వారి ఆధ్వర్యంలో 30 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిపి.సారంగాపూర్ మండలం ఎంపిపి కోల జమున శ్రీనివాస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో సారంగాపూర్ మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చడంలో భాగంగానే నేడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వంద రోజులలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో అత్యధిక ఎంపి స్థానాలు గెలుపొందడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి,కొనాపూర్ మాజీసర్పంచ్ ఆకుల జమున,రాజిరెడ్డి,పెంబట్ల సర్పంచ్ రాజన్న,ఉపసర్పంచ్ రామడుగు రవి,ఎంపిటిసి విమల సుధాకర్,లక్ష్మినారాయణ,కాంగ్రెస్ నాయకులు రమణ,వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.



## భీమారం మండల కేంద్రంలో చుట్టుప్రక్కల గ్రామస్తులతో ఆత్మీయ కలయిక

ప్రజా సమస్యలపై చర్చ



భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం అయ్యారు.మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులతో సమస్యలు,అభివృద్ధి పనులపై వాటికి సంబంధించిన విధి విధానాలపై చర్చించారు.భీమారంలో నూతన కరెంటు సబ్‌స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పల్లె దవాఖాన,మోత్కురావుపేట, చందుర్తి రోడ్డు,ఎస్‌డిఎఫ్ నిధుల పనితీరు,అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి,కలిగోట సురమ్మ కుడి ఎడమ కాలువల కార్యాచరణ,తాగునీటి,సాగునీటి,వరద కాలువలో నీటి నిల్వ,భీమారం నూతన మండలానికి సంబందించిన అన్ని విషయాలపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య నాయకులు,గ్రామస్తులతో చర్చించారు.మేడిపల్లి,భీమారం మండలాల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని వాటికి అనుగుణంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎనుగు రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నమనేని నర్సింగరావు,ముంజ కిషన్‌గౌడ్,బొమ్మెన ప్రశాంత్,గంట గంగరాజాం,ఉత్కం మహేష్,చెక్కపల్లి సంజీవ్,పెడిమల్ల గంగాధర్,మేడిపల్లి భీమారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుంది



కాల్వశ్రీరాంపూర్ ,ప్రభాతవార్త :

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పొంది వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు లైఫ్ ఇన్సూరిన్స్ భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన వెల్ది సంతోష్ స్థానిక డివో బాలే శివప్రసాద్,స్థానిక ఏజెంట్ రావి సందానందం వద్ద గత ఏడాది క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.40 వేల పాలసీ తీసుకున్నారు. గత రెండు నెలల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందారు. కాగా సంతోష్ భార్య నామిని అయిన రజితకు రూ.8 లక్షల 43 వేల శ్రీరామ్ బీమా చెక్కును ఎంపీపీ నూనేటి సంపత్,ఏటీఎం అట్ల సురేష్‌లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంపత్‌యాదవ్,ఏజీఎం అట్ల సురేష్‌లు మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే కుటుంబం వీధిన వదకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం తప్పనిసరి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని,ఇన్సూరెన్స్ ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ,బోనస్‌తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని,ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. అది భావితరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ ఏ వెంకట్ రాజం,ఎంపీటీసీలు,నాయకులు రావి సదానందం,సుముఖం మల్లారెడ్డి,జెట్టి దేవన్న,కదురు సతీష్,గడ్డం రామచంద్రం,బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ బుర్ర అఖిల్,మల్లెత్తుల శ్రీనివాస్, ఎలబోయిన మహేష్,నూనె ప్రశాంత్,డెవలప్మెంట్ ఆఫీసర్‌లు బాలే శివప్రసాద్,వడ్లకొండ వివేక్,అమ్ముల రమేష్,మెట్టు మధుకర్,ఏజెంట్‌లు బుర్ర చిరంజీవిగౌడ్,నూనెటి శ్రీనివాస్,అనుముల సుధారాణి,రెడ్డి జంపయ్య, పూరెళ్ళ శ్రీనివాస్,నెల్లి రవీందర్,జానీ,కాసారపు శ్రీనివాస్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలి




జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థజమ్మికుంట మండల కో ఆర్డినేటర్లు సరోజన, స్వాతి అన్నారు. బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంను పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోని భావితరాల కోసం నీటిని అదా చేయడమే వారికి మనం ఇచ్చే కానుకగా గుర్తుంచుకోవాలని తెలిపారు. మన ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకుని ప్రతి నీటి బొట్టును బందించాలని అన్నారు. అందుకోసం అందరం చేయి చేయి కలిసి జలసంరక్షణ గావిద్దామని అని కోరారు. ఈ సమావేశానికి హజరైనా వారందరూ కలిసి నీటిని పొదుపుగా వాడుకుంటామని, వర్షపు నీటిని తమ ప్రాంతాలలోనే ఇంకే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## 2వ రోజు నిర్వహించిన మెగా క్యాంప్ కు విశేష స్పందన



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో శుక్రవారం 2వ రోజు నిర్వహించిన మెగా క్యాంప్ కు విశేష స్పందన లభించింది. శుక్రవారం నిర్వహించిన మెగా క్యాంపులో యూనియన్ బ్యాంక్ లో ఖాతా లేని 110 మందికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరిచారు. 70 మందికి ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన, 15 మందికి ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమాయోజన, 20 మందికి అటల్ పెన్షన్ యోజన స్కీం కింద 20 మందికి నమోదు చేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ క్యాంప్ విజయవంతానికి బ్యాంక్ మిత్రులు కీలకపాత్ర పోషించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మెగా క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట యూనియన్ బ్యాంక్ మేనేజర్ దొరస్వామి నాయక్, గ్రామ తరంగ్ కరీంనగర్ ఏరియా మేనేజర్ కిరణ్, రీజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నితీష్, బ్యాంక్ మిత్రులు సమ్మెట అచ్యుత్, ఈర్ల రమేష్, పర్లపల్లి మమత, ఆరెల్లి స్వరూప, ఈర్ల దివ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు మాజీ మంత్రి ఈటల లక్ష విరాళం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశా యిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు ఆ గ్రామ గౌడ కులస్థులు మాజీ మంత్రి ఈటలను విరాళం కావాలని కోరగా స్పందించిన ఈటల లక్ష నూట పదహారు రూపాయలను తమ నాయకులు దావు అశోక్ రెడ్డి శుక్రవారం గౌడ కులస్థులకు అందజేశారు.

## శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీమన్నారాయణ తిరు కళ్యాణ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్చకులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వాహణలో అరణీమదనం, అగ్నిప్రతిష్ట, ధ్వరాజోహణం, శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర వ్హహించారు. ఈ కళ్యాణంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్-సుభద్ర దంపతలు పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లుతో పాటూ అల్పాహారం, అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు యజ్ఞచార్యులు, సము ద్రాల శ్రీరామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, శివకుమారాచార్యులు, మాదవాచార్యులు, శ్రీకాంతచార్యులు, ఇందుర్తి మధూసుదాచారి, చౌటుకూరి అంజయ్యగౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, కోటగిరి మహేష్, గంగాదర్, పురుషోత్తం, గంగాదర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య, చందు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఆర్డీఓ ఆనంద్‌కుమార్



కోరుట్ల, ప్రభాతవార్త

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ ఆనంద్‌కుమార్ అన్నారు. స్థానిక కల్లూర్‌రోడ్ గడి స్కూల్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ర్యాలీ నిర్వహించి, ఓటర్లకు అవగాహన కల్పించామన్నారు. ఈ ఎన్నికల్లో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సల్మా (27) ఆపరేషన్ కోసం బి-పాజిటివ్ రక్తం అత్యవసరమైంది. ఈ విషయాన్ని పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకొని దానవేని నర్సింహ (అర్జున్) రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన నర్సింహను ఆస్పత్రి సిబ్బంది, రోగిబంధువులు అభినందించారు.

## ఇంటింట అవగాహణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని పైడిమడుగు గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాలల్లో శిశు సంక్షేమ పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ సమీనా సుల్తానా ఇంటింట కిచెన్ గార్డెన్ ప్రాముఖ్యత, మినుములపై అవగాహణ కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాలల్లో రక్తహీనత, అరోగ్యకరమైన అహారపు అలవాట్లపై, పిల్లలలకు చేతుల శుభ్రతపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

– పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

పాత మున్సిపల్ ఏరియా జామ మసీద్‌లో తెలంగాణ స్టేట్ హజ్ కమిటీ మెంబర్, 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇందులో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ అని, ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉన్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కబర్‌స్థాన్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారెంటీలలో మహిళలకు బస్సు, గ్యాస్, గృహ జ్యోతి, 10లక్షల ఆరోగ్య, ఇందిరమ్మ ఇల్లు పథకాలు అమలు చేసిందని అన్నారు. ముందు ముందు మరిన్ని పథకాలు అమలులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియం తదితరులున్నారు.

## అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని వాసవీ మాత ఆలయంలో అమ్మవారికి పాలాజీ కిట్టి గ్రూప్ ఆధ్వర్యంలో చీర, ఓడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనిత శక్తి అమ్మవారికి పువ్వులు, గాజులు, చీర, ఓడి బియ్యం, సారే అందించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ, చందన, రజిత, శోభ, నీరజ, శిరీష, కల్పన, శోభ, వజ్ర, వకుళ, శైలజ, విజయ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యాణానికి మెరుగైన సౌకర్యం కల్పించాలి

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని అయోధ్య గ్రామంలోని శ్రీరాముల వారి కళ్యాణానికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులు గతంలో ఎమె ్మల్సీ జీవన్‌రెడి ్డని కోరగా, సానుకూలంగా స్ప ందించారు. శుక్రవారం శ్రీరాముల వారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి అయోధ్య రామాలయానికి, కళ్యాణానికి ఉన్న ప్రత్యేకతను వివరించారు. గతంలో ఇచ్చిన హామిపై స్పందించిన జీవన్‌రెడ్డి ఆలయంలో ఫ్లోరింగ్, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 20లక్షల నిధుల మంజూరీ చేయించి పని పూర్తి చేయించారు. అట్టి పనులను జీవన్‌రెడ్డి పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కళ్యాణం

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవాయిధ్యాలతో భక్తులు స్వామి వారి నామస్మరణల మధ్య ఆలయ అర్చకులు జగన్మోహన్‌రావు, లక్ష్మీణాచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి కళ్యాణం జరిగింది. ఈ వేడుకల్లో పెద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అ నంతరం ఓడిబియ్యం, కుడుకలు, కనుములు అందజేశారు. స్వామివారికి తులాభారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ముల రాధాఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ మహిపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు లావణ్యవేణు, నారాయణగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, చిన్న లింబాద్రిగౌడ్, శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు కంటె విష్ణు, నాయకులు రాజురెడ్డి, సుజాత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రిటైర్డు కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు ఇవ్వండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పని చేసి రిటైర్డు అయిన కార్మికులకు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లు వెంటనే ఇచ్చే ఏర్పాటు చేయాలని సింగరేణి రిటైర్డు వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవంధార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యంను కోరారు. ఎన్నో ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేసిన తరువాత కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం కనీస పెన్షన్ 350 రూపాయల నుంచి, కనీస పెన్షన్ 1000 రూపాయలకు పెంచుతున్నామని, కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని, వెయ్యి రూపాయల పెన్షన్ నేటి ద్రవ్యోల్బణంకు సరితూగేనా అని ప్రశ్నించారు. ఇది కేవలంకంటి తుడుపు చర్య మాత్రమేనని ఆయన అన్నారు. పెన్షన్ ఫండ్ ు కృషి చేసి, కనీస పెన్షన్ పది వేల రూపాయలకు తగ్గకుండా కృషి చేస్తేనే అవసాన దశలో ఉన్న బొగ్గు పెన్షన్ దారులు తృప్తిగా జీవిస్తారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ సిద్దేశ్వర్‌ని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు శుక్రవారం హాజరుపరిచినట్లు తెలిపారు. జడ్జి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ సిద్దేశ్వర్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు.

# కోరుట్ల వార్త



రాయకల్, మేడిపల్లి, కథలాపూర్

## ప్రాంగణ నియమాకాల్లో మైనార్టీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ లోని బొమ్మకల్ లో గల కరీంనగర్ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర -1 లో శుక్రవారం యంఎస్ ఎన్ లాబొరేటరీస్, ఇండియాప్రైవేట్ లిమిటెడ్ ఆద్వర్యంలో 2023 సంవత్సరంలో ఉత్తీర్ణులైన ఎంపీసీ, బైపీసీ, 2024 సంత్సరంలో ద్వీతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గోనగా అన్ని విబాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తమ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాదించారని వారికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మైనార్టీ గురుకులాల సమన్వయకర్త కే. సురేష్ చేతుల మీదుగా నియమాక పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా ఉద్యోగాలు సాదించిన విద్యార్థులను అబినందించారు. కార్యక్రమంలో ప్రన్సిపాల్స్ పిడిశెట్టి సంపత్, చంద్రమోహన్, అకాడమిక్ కో ఆర్డినేటర్ మీరాజ్ తదితరులు పాల్గోన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పద్మా తెలిపారు. శుక్రవారం మండలంలోని పోలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పోషకాహారం మరియు సమతుల ఆహారం చిరుధాన్యాలు పూర్వ ప్రాథమిక విద్యా అనే అంశాల పై అవగాహాన. చిన్నారులకు అన్న ప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మా, హెడ్మాస్టర్ శ్రీనివాస్, రవిందర్‌రెడ్డి ,డాక్టర్ కిరణ్ కుమార్ ఏఎన్ యం తిరుమల ,వివోలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పిల్లలు పాల్గోన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పద్మా తెలిపారు. శుక్రవారం మండలంలోని పోలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పోషకాహారం మరియు సమతుల ఆహారం చిరుధాన్యాలు పూర్వ ప్రాథమిక విద్యా అనే అంశాల పై అవగాహాన. చిన్నారులకు అన్న ప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మా, హెడ్మాస్టర్ శ్రీనివాస్, రవిందర్‌రెడ్డి ,డాక్టర్ కిరణ్ కుమార్ ఏఎన్ యం తిరుమల ,వివోలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పిల్లలు పాల్గోన్నారు.

## నాన్న, అమ్మమ్మల జ్ఞాపకార్థం బసుస్టాప్ నిర్మిణాం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద మార్గం శోభన్ తండ్రి మార్గం కిషన్, అమ్మమ్మ సామల్ల గంగుబాయిల జ్ఞాపకార్థం 50వేల రూపాయాలతో బసుస్టాప్ నిర్మించారు. కగా శుక్రవారం రోజన మార్గం శోభన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్ నిర్మించినందుకు గ్రామస్తులు శోభన్ శాలువతో సన్మానించి అభిందించారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, సత్యనారాయణ, తుక్కయ్య, శ్రీనివాస్, మల్లయ్య, ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు

# రక్తదానం-ప్రాణదానంతో సమానం



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ,పిజి కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం ముగిసింది. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సందీప్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం, యువత రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపద సమయాలు రక్తం అందక ఎంతోమంది అసౌకర్యానికి గురవుతున్న సందర్భంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ శిబిరంలో కొడిమ్యాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ జీవన్‌రెడ్డితో పాటు 12 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేశారు. అనంతరం జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొడిమ్యాల మండల తహశీల్దార్ బి.రాజమణి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కొడిమ్యాల గ్రామంలో వివిధ రకాల శ్రమదానం సామాజిక అవగాహన ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అభినందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ తల్లిదండ్రులను గురవులను గౌరవిస్తూ నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.గోపికృష్ణ, కె.సతీష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుపతి, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎం.రవిచందర్, పి.సంతోష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అధిక శాతం ఓటు నమోదు కావాలి

## జిల్లా అడిషనల్ డిఆర్డీవో,స్వీప్ నోడల్ ఆఫీసర్ మదన్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లాలోని నూతన కలెక్టరేట్ భవనంలోని సంక్షేమ అధికారి కార్యాలయంలో శుక్రవారం సీనియర్ సిటిజెన్స్ కు,ట్రాన్స్ జెండర్ పర్సన్‌కు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ట్రాన్స్ జెండర్ పర్సన్‌కు ఓటర్ అవగాహన కల్పించడం జరిగింది. గతంలో ట్రాన్సెండర్ పర్సన్స్ ఈ కార్యక్రమానికి అంబాసిడర్‌గా పనిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా అడిషనల్ డిఆర్డీవో, స్వీప్ నోడల్ ఆఫీసర్ మదన్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికలు 2024లో అత్యధిక శాతం ఓటింగ్ శాతం నమోదు కావాలని, అదే విధంగా ఎటువంటి అవకతవకలు జరగకుండా ఎన్నికలు నిర్వహిస్తామని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఓటర్ నమోదుకు, మార్పులు చేతులకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆఫ్‌ని వినియోగించుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ఏమైనా అవకతవకలు జరిగినప్పుడు ఓటర్లు ప్రలోభావానికి చేసినప్పుడు సి విజిల్ ఆప్ లో పిర్యాదు చేస్తే చేసిన వారి పేరు బయటపడకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు తమ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. యువత ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా సరైన వారికి ఓటు వేసి ప్రజాస్వామ్యంలో మంచి అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న వయోవృద్ధులు యువకులకు, ఇతరులకు ప్రజాస్వామ్య విలువను తెలిపి ఓటు వేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ దాదాపు 100 శాతం ఓటింగ్ శాతం లక్ష్యంతో ప్రభుత్వం చాలా రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఓటింగ్ శాతం పెంచాలని అన్నారు. జిల్లాలోని వయోవృద్ధులకు ఓటర్ అవగాహనలో సేవలు అందిస్తున్న వారికి శాలువాలతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అదికారి మదన్‌మోహన్, జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరి అశోక్‌కుమార్, సీనియర్ సిటిజెన్స్, అదికారులు పాల్గొన్నారు.

# మూల్యాంకన్న భత్యాన్ని చెల్లించాలి : తపస్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరంలోని మూల్యాంకన భత్యాన్ని ఇప్పటి వరకు చెల్లించలేదని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి బి.జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 2022-23 విద్యా సంవత్సరంకు సంబందించిన దాదాపుగా 600 మంది ఉపాధ్యాయులకు 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన భత్యాన్ని ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరం ఇట్టి విషయంలో ఉపాధ్యాయుల పక్షాన తపస్‌సంఘం తరపున ప్రాతినిద్యం చేస్తున్నామని 2023-24 సంబందించిన 10వ తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం చేయుటకు కొంత సంకోచిస్తున్నారని ఇట్టి విషయంలో తగు చర్యలు తీసుకొని వెంటనే 2022-23కు సంబంధించి రెమ్యూనరేషన్‌ను మార్చి నెల ఆఖరి లోపు ఇప్పించి 2023-24కి సంబంధించిన మూల్యంకణానికి ప్రోత్సహించగలరని కోరారు. మూల్యాకన కేంద్రంలో వేసవి తీవ్రతలు దృష్టిలో ఉంచుకొని తగు మౌలిక వసతులను కల్పించవలెను. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఆ శక్తులకు చిన్న పిల్లల తల్లులు, పదవి విరమణ దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులకు మూల్యాంకన బాధ్యతల నుండి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఇట్టి విషయంలో తగు చర్య తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో తదుపరి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు గడ్డం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాకు అక్రమంగా డబ్బు,మద్యం ఇతర వస్తువులు

## రానీయకుండా పకడ్బంధీగా చెక్‌పోస్టుల నిర్వహణ

## దొంగలమర్రి,రాయపట్నం చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
కొడిమ్యాల, ధర్మపురి పోలీస్ స్టేషన్ల పరిధిలోని దొంగలమర్రి, రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్‌పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్‌చెక్ పోస్టులను పకడ్డందీగా 24న7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లాలోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిద శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను ఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.



# జగిత్యాల వార్త



**జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం**

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిని



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిని అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మహిళల్లో రక్తహీనత, బరువు తగ్గడం, పిల్లలలో చురుకుదనం, ఎదుగుదల లోపించడానికి తీసుకోవల్సిన పలు జాగ్రత్తలను పోషణ్ అభియాన్ ద్వారా అన్ని రకాల సేవలు అందించాలని అంగన్‌వాడి టీచర్లకు ఆదేశించారు. పోషకాహార లోపం, రక్తహీనత, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్యను తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం ఇవ్వాలని, తల్లులు తమ పిల్లలకు తల్లి పాలు అందించే విధంగా వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించారు. ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకుని నీటి పొదుపు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు ఇట్టి కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, రాధమ్మ శోభ, రాజమణిలతో పాటు ఆయాలు పిల్లలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల తొట్టి ఏర్పాటు చేయాలని వినతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీలో పశువుల తొట్టి ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ రాజేందర్‌కు వినతిపత్రం అందచేశారు. గతంలో నిర్మించిన పశువుల తొట్టి కొంత మంది స్వార్ధ ప్రయోజనాల కోసం కూల్చివేయడం జరిగిందని ఆరోపించారు, నీళ్ల లేక మూగజీవాలు అల్లాడుతున్నాయని వివరించారు. కూల్చివేసిన స్థలంలోనే తిరిగి పశువుల తొట్టి నిర్మించి మూగజీవాల దహార్తిని తీర్చాలని వినతిపత్రంలో విజ్ఞప్తిచేశారు. మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మండల శాఖ అధ్యక్షులు లక్కం బాబులు ఎంపీడీఓకు వినతిపత్రం అందచేసిన వారిలో పాల్గొన్నారు. ఇందుకు ఎంపీడీఓ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

# వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు చోరీ



**వెల్గటూర్,ప్రభాతవార్త :**
వెల్గటూర్ మండల కేంద్రంలో గుమ్ముల నర్సమ్మ అనే వృద్ధురాలు మెడలో నుంచి శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఆగంతకుడు రెండు తులాల పుస్తెలతాడు లాక్కొని పరారయ్యాడు. గ్రామానికి చెందిన నర్సమ్మ తెల్లవారు జామున కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు రాగ వెనుక నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఆమెపై అటాక్ చేసి మెడలోని బంగారు పుస్తెల తాడును తెంపుకొని పారిపోయాడు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మసీదులు నిత్యం పరిశుభ్రంగా ఉంటేలా చర్యలు తీసుకోవాలి



**మెటుపల్లి అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-**

పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర్భంగా కోరుట్ల, మెటుపల్లి పట్టణాలలో గల మసీదులలో శానిటైజేషన్ నిర్వహిస్తూ... ఆయా ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కోరారు. ఆయన శుక్రవారం హైదరాబాదు నుండి మెటుపల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర్భంగా మస్జిద్‌లలో అపరిశుభ్రతకు తావు లేకుండా పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైనంత మేరకు నీళ్ళ ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని కోరారు.

## అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి




**మెటుపల్లి అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-**

మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ మరియు మెటుపల్లి తాహాశీల్ధార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించి పోలింగ్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్ళి ఓటర్లుకు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ముజీబ్ సోమిడిశివ గంగరాణి జ్యోతి నిజాం ఆర్పాలు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత


**– మున్సిపల్ కమిషనర్ మోహన్**

**మెటుపల్లి అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-**

మెటుపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీ టి.మోహన్ గారు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించినారు కమిషనర్ గారు మాట్లాడుతూ 11వ, 23వ మరియు 26వ వార్డులలో శానిటేషన్ పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగింది పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వార్డులలో మురికి కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించినారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరినారు. రోడ్లపై కానీ మురికి కాలువలో కానీ చెత్త వేసినచో జరిమానా విధించబడునని తెలిపినారు. చెత్తను మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరినారు. పారిశుద్ధ్య సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ముజీబ్ నరేష్ నిజాం పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

**–కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**



**మెటుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:-**

పట్టణ వార్డులలో సమస్యల సత్వర పరిష్కారానికి మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా॥ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెటుపల్లి పట్టణంలో 17వ వార్డును ఎమ్మెల్యే సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వార్డు ప్రజలకు తెలిపి, పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్ రావు, ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన నాబార్డు బృంధం..



**తంగళ్ళపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:-**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని బాబు జగ్జీవన్‌రావ్ వ్యవసాయ కళాశాలను నాబార్డ్ బృంధం సందర్శించారు. ఈ మేరకు నాబార్డు వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు హైడ్రోపోనిక్స్‌ను డీజీఎం నాబార్డు జయ ప్రకాష్, ఏజీఎం నాబార్డ్ పి.మనోహర్ రెడ్డి, డి.డి.ఎం కరీంనగర్ క్లస్టర్‌లు పరిశీలించారు. కళాశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. శ్రీదేవి, ప్రాటెక్ట్ ఇన్వెస్టిగేటర్లు కే. భవ్య, శ్రీ డాక్టర్ ఆర్. సతీష్ ప్రాజెక్టు వివరాలను విపులంగా వివరించారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను రైతుల ముందుకు తీసుకువెళ్తున్న ప్రాజెక్టు బృందాన్ని నాబార్డ్ వారు అభినందించారు.

## ఆత్మనగర్‌లో అంతర్జాతీయ జల దినోత్సవం



**మెటుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:-**

మెటుపల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఇంటింటి వెళ్ళి నీటిని వృధీ కాకుండా, బాధ్యతగా ఎలా ఉండాలో గ్రామ పంచాయతీ సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల నిర్వహణ, నీటిని వృధాన చేయకుండా ఎలా పొదుపు చేసుకోవాలో వివరించారు. అలాగే 4వ వార్డులో ప్రతిజ్ఞ చేసి, డ్రై డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ కార్యదర్శి నిజాముద్దీన్, హెల్త్ ఆఫీసర్ కృష్ణ వేణి, ఏఎన్ఎం వసంత, ఆశ వర్కర్ హేమ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉపాధి



**మల్లాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:-**

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషణ్ మరియు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సమన్వయంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ పడకంటి వర్ధిని తెలియజేశారు. ఈ ంసదర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ వ్యక్తిత్వ వికాస తరగతులు టైలరింగ్ ఎంబ్రాయిండరీ ఎలక్ట్రికల్‌లాంటి వాటిలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని వారు చిట్టాపూర్‌లో తెలియజేసి కరపత్రికను ఆవిష్కరించారు. శిక్షణ తీసుకోవడంలో ఆసక్తి ఉన్నవారు తమను క్రింది నంబర్‌లో సంప్రదించాలని 9492501465 తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రాజు సత్యనారాయణ అంగన్వాడీ టీచర్లు స్నేహ, లావణ్య, స్వరూప, శ్రీదేవి మహిళలు నిరుద్యోగులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## బొల్లారంలో ఇసుక రీచ్ ను నిలిపివేయాలని గ్రామస్థుల ఆందోళన

**- తహశీల్ధార్‌కు వినతి పత్రం అందజేత**



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

ఇసుక రీచ్ తో తమకు ప్రమాదం పొంచి ఉందని, వెంటనే ఇసుక తవ్వకాలను ఆపేయాలని తహశీల్ధార్ కు వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామస్థులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వల్ల గ్రామ చివర్లో ఉన్న ఇళ్ళకు, హనుమాన్ ఆలయానికి ప్రమాదం ఉందని, వెంటనే ఇసుక తవ్వకాలను ఆపేయాలని గ్రామస్థులు కోరారు. సైడ్ వాల్స్ కట్టే వరకు ఇసుక తీసుకుపోవడానికి అనుమతించకూడదని తహశీల్ధార్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో కూడా చెక్ డ్యాం కూలిపోయి పంటలు, ఇల్లు నష్టపోయామని గుర్తు చేశారు.

## ఉపాధీ హామీ పనులు, నర్సరీలను పరిశీలించిన డిఆర్‌డివో



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల, ముత్యంపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధీ హామీ పనులతో పాటు నర్సరీలను శుక్రవారం జిల్లా డిఆర్‌డివో సంపత్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధీ కూలీలకు పనుల వద్ద మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత పంచాయతీ అధికారులకు సూచించారు. ఉపాధీ హామీ పథకంలో పనుల నిర్వహణకు కొత్తగా జాబ్ కార్డు పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని, పనులకు వచ్చే కూలీలు వేసవి దృష్ట్యా ఉదయం పూట వచ్చి పగలు లోపు పనులు పూర్తి చేసుకుని వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిడివో స్వాతి, ఏపి శ్రీనివాస్, ఈసి మనోజ్, టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య, పంచాయతీ కార్యదర్శిలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ మార్కొండ కిషన్ అంత్యక్రియల్లో పాల్గొన్న అడిషనల్ డిసిపి ఏఆర్ అనోక్ జైస్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న మార్కొండ కిషన్ బుధవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. కాగా అంత్యక్రియల నిమిత్తం వారి స్వగ్రామమైన తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లికి భౌతికకాయాన్ని తరలించి, శనివారం అంత్యక్రియలు జరిపారు. ఈ అంత్యక్రియల్లో అడిషనల్ డీసీపీ(ఏఆర్) అనోక్ జైన్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్(వెల్ఫేర్) శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికున్ని గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తా

**- టిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల**

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

ఎక్కడి నుండో అరువు వచ్చిన వ్యక్తిని కాకుండా స్థానికున్ని జూలపల్లి మండల వాసిని అయిన నన్ను పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజల్లో ఉండి సేవ చేస్తానని టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్లో టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 16,000 కోట్ల అప్పు ఎందుకు చేశారో ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడే భాష సరిగ్గా లేదని ముఖ్యమంత్రి స్థాయికి హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల రైతుల జీవన ప్రమాణాలు పెంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి అభివృద్ధిని మరిచి గ్యారంటీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని ఓడిపోయినంత మాత్రాన ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రాజెక్టుల కోసం ఎక్కువ నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన పాలన అందించామన్నారు.



పార్లమెంటులో ప్రశ్నించే గొంతు వినిపించేందుకు పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా స్థానికున్నయినా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష, ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచులు మాడకొండల్‌రెడ్డి, ఐలయ్య యాదవ్, విజయేందర్ రెడ్డి, కొండయ్య, రాజా, నాయకులు మురళి, కవ్వంపల్లి బాపయ్య, విజయ్, నేతరి పోచయ్య, విక్రమ్, సతీష్, మారం కొమురయ్య, బద్దం మల్లారెడ్డి, రమేష్‌లతో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గంభీరావుపేట విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో సబ్‌స్టేషన్ నిర్వహణ ఉన్నందున శనివారం విద్యుత్‌లో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ బుషిక తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుండి 6గంటల వరకు విద్యుత్‌లో అంతరాయం కల్గనున్నట్లు వివరించారు. గంభీరావుపేట, ముస్తాఫనగర్, జగదాంబతండా, జిల్లెల్లపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో జరిగే విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి మాధవి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, పెగడపల్లి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పెద్దపల్లి జిల్లా విద్య అధికారి మాధవి శుక్రవారం ఆకస్మికముగా తనిఖీ చేశారు. పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరు ప్రార్థన సమయానికి హాజరు కావడం జరిగింది. దూర ప్రాంతం నుంచి రైలులో ప్రయాణించి పాఠశాల విధులకు హాజరు అయ్యే మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు అడిగి తీసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రకాల రికార్డులు, రిజస్టర్‌లు పరిశీలించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపైన తగు చర్యలు హెచ్చరించారు.

## రెండు ద్విచక్ర వాహనాల ఢీ

**-ఇరువురికి తీవ్రగాయాలు**

**-ఏరియా ఆస్పత్రికి తరలింపు**

**కోనరావుపేట, ప్రభాతవార్త:**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలపాలయ్యారు. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బతుకు దెరువు కోసం నల్గొండ గ్రామానికి చెందిన అనే రాములు మల్కపేట గ్రామంలో పూడిక తీసే పనులు చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో సిరిసిల్లకు సామాన్లు తీసుకరావడానికి వెళ్తుతున్న సమయంలో అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య అనే వ్యక్తి మద్యం సేవించి, ద్విచక్రవాహనం పై ధర్మారం గ్రామానికి రావడంతో ఎదురెదురుగా వస్తుండడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో చంద్రయ్యకు, రాములు చేతులకు, కాళ్లకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ సహాయంతో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## కాంగ్రెసోళ్లకే ఇసుక రవాణా పర్మిషన్

**-నెల కింద దరఖాస్తు చేసుకున్న వారికి మొండిచెయి**

**-నాలుగు ట్రాక్టర్లకే ఇసుక అనుమతి**

**-మామిడపల్లిలో ఆందోళనకు దిగిన ట్రాక్టర్ యాజమానులు**

**-రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం**

**కోనరావుపేట, ప్రభాతవార్త:**



'వడ్డించే వాడు మనోడైతే బంతిలో ఎక్కడ కూర్చున్న సరే' చందంగా రెవెన్యూ అధికారుల పనితీరు అందం పడుతోంది. 42 మంది ట్రాక్టరు యాజమానులు ఇసుక రవాణా కోసం రెండు నెలల క్రితం డీడీలు కట్టిగా, అందులో కేవలం నలుగురు కాంగ్రెసోళ్లు ఉన్నవారికే ఇసుక రవాణా పర్మిషన్ ఇవ్వడం పై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది. రెండు నెలల కింది మిగితా ట్రాక్టర్ యాజమానులు ఇసుక రవాణా అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వారికి మొండి చెయి చూపి, కేవలం కాంగ్రెసోళ్లు కావడంతో ఇసుక రవాణా చేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వడం పై ట్రాక్టర్ యాజమానులు ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారుల పనితీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు అయినంతా మాత్రన వారికి పర్మిషన్ ఇవ్వడం, తాము అన్ని విధాలుగా పత్రాలు అందజేసినప్పటికీ, తమకు ఇవ్వకుండా కేవలం నలుగురు కాంగ్రెసోళ్లు ఉన్నారని వారికే అనుమతి ఇవ్వడం ఏమిటని ట్రాక్టర్ యాజమానులు ప్రశ్నిస్తున్నారు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలో మూడు ట్రాక్టర్ యూనియన్లు ఉన్నాయి. ఇందులో 42 మంది పైగా ట్రాక్టర్ యాజమానులు సభత్వం తీసుకున్నారు. ఇందులో గత ప్రభుత్వంలో అధికారులు వారానికి రెండు పర్యాలు ఇసుక పర్మిషన్‌ను పార్టీలకు సంబంధం లేకుండా జారీ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు నేతల ఆగడాలు మితిమీరాయి. వారు అనుకున్నదే తడువుగా అనుమతి పేరిట అక్రమ ఇసుక దందాను నడిపిస్తున్నారు. వారి చెప్పించే ట్రాక్టర్ యాజమానులు పాటించాలని సూచిస్తున్నారు. అధికారులు కూడా సాధారణ ప్రజలకు అసరమైనప్పుడు ఇసుక పర్మిషన్ ఇవ్వకుండా బడాబాబులకు ఇష్టారీతినా ఇసుక అనుమతులు ఇస్తున్నారు. కొంత మంది అధికార పార్టీ నాయకులకు ఇసుక అనుమతి ఇచ్చి, మిగితా ట్రాక్టర్ యాజమానులకు అనుమతి ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడు నెలలకు ముందుగా ఇసుక డీడీలు కట్టిన వారికే ఇసుక అనుమతి ఇవ్వకుండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, ముఖ్య నేతలకు మాత్రమే అధికారులు అనుమతి ఇస్తున్నారు. దీంతో వారి ఇష్టారాజ్యంగా ఇతర మండలాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఇదేమని ప్రశ్నించి, నిలదీసే వారితో గొడవలకు దిగుతూ, ఇతర మండలాలకు ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. స్థానిక అవసరాలను ఇసుకను తీసుకపోకుండా, ఇతర గ్రామాలకు తరలిస్తున్న ఆ నలుగురు కాంగ్రెసోళ్లకే పర్మిషన్ ఇవ్వడం పై మిగితా ట్రాక్టర్ యాజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నలుగురు కాంగ్రెస్ నేతలతో పాటు బావుసాయిపేట గ్రామానికి చెందిన మరో కాంగ్రెస్ నేతకు అధికారులు ఇసుక పర్మిషన్ ఇచ్చారు. దీంతో వారు రోజంతా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించారు. ఇదేమిటని మిగితా ట్రాక్టర్ యాజమానులు గొడవకు దిగడంతో ఇవాళ్ల మాత్రమే అనుమతి ఉందనీ, తర్వాత అందరికి ఇసుక అనుమతి ఉందని సమాధానం ఇచ్చారు. ఇదంతా కాంగ్రెస్ నాయకుల అండతో అధికారులు ఎన్నడూ లేని విధంగా నలుగురికి మాత్రమే ఇసుక పర్మిషన్ ఇవ్వడం పై స్థానికులు మండిపడుతున్నారు. దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట**

## బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- కొప్పుల ఈశ్వర్‌ని ఎంపీగా గెలిపించుకోవాలి**



**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఎ వన్ గోల్డెన్ ఫంక్షన్‌హాల్లో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించవలసిన విధానం గురించి, ఒట్లను సంపాదించే దిశలో పయనించాలని పార్టీ కార్యకర్తల బలోపేతానికి అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. మన బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీలో మనం ఉన్నామని, ప్రతి గ్రామంకు పల్లె ప్రగతి, మంచినీటి సౌకర్యం, హరితహారం, వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం, ప్రతి కార్యక్రమమును బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ చేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పనిచేసిన కాలంలో 4 వేలకు పైగా పరిశ్రమలు వచ్చాయన్నారు. ఐటీ రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. అలాగే నాలుగు మూలలకు నీళ్లు అందించిన, 24 గంటల కరెంటు ఇచ్చిన నిజమైన దేవుడు కేసీఆర్ అని అన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మరి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ నాకు నమ్మకం ఉంచి ఇచ్చినందుకు ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో, సైనికుడిలా పనిచేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ముఖ్య అతిథి బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష, జెడ్పి చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, రఘువీర్ సింగ్, పెంట రాజేశం, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, ఎంపిటిసి తమ్మడవేణి మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఎండి లాల్ మహమ్మద్, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు పదవతగరతి పరీక్షా కేంద్రంలో జోరుగా మాస్ కాపీ

**- సిట్టింగ్ స్క్వాడ్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మాస్ కాపీయింగ్**

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవతరగతి పరీక్షా కేంద్రంలో జోరుగా మాస్ కాపీయింగ్ జరుగుతుందని విశ్వసనీయ సమాచారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించవలసిన ఉపాధ్యాయులు రిజల్ట్ కోసం పాఠశాల పేరు కోసం విద్యార్థులు పాస్ కావడం కోసం లోపల మాస్కాపింగును ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థులకు చూసి కూడా రాయడం లేదని గుసగుసలు వినబడుతున్నాయి. పదవతరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం ప్రత్యేకతను నిర్వహించామని గొప్పలు చెప్పుకునే జిల్లా అధికారులు ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉందో క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులు పర్యవేక్షించలేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులకు చదువు బోధించకుండా పదిసార్లు రాయండి అదే వస్తదని ఫోన్‌లోనే మాట్లాడుతూ ఉండేవాడని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు రావాలంటే మాస్ కాపింగ్ ఒక్కటే మార్గమని ఉపాధ్యాయులు భావించారేమో అందుకే కాపీలు రహస్యంగా నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై పెద్దపల్లి డీఈవో వివరణ కోసం ప్రయత్నం చేయగా సెల్ అందుబాటులో లేదని వచ్చింది.

# ఇంటి పన్నులు 100 శాతం పూర్తి చేయాలి

**- జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య**



**తంగళ్ళపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయన మాట్లాడుతూ మండలంలో మార్చి 31 వరకు ఇంటి పన్నులు, ఇతర పన్నులు 100 శాతం పూర్తి చేసి ఆన్లైన్ నమోదు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతి రోజు ఉదయము 6 గంటల నుండి ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరణ చేసి వాటిని కంపోస్ట్ షెడ్డుకు పంపించి డీకంపోస్టుగా మార్చి ఎరువు తయారు చేసి గ్రామ పంచాయతీకి ఆదాయము వనరులు పెంచాలి అని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చూసుకోవాలి అని తెలిపారు. ఒక వేళ నీటి సమస్య ఉంటే 24 గంటలలోపు సమస్యసును పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వృత్తి వ్యాపార లైసెన్సులు లేకుండా ఎవరూ షాపులు నిర్వహించకూడదు ప్రతి ఒక్కరు కూడా ఆన్లైన్ ద్వారా లైసెన్సులు తీసుకొని వృత్తి వ్యాపారం చేసేలా భొరవ తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ నందు గృహ నిర్మాణము ఆస్థిమార్పిడి,లైసెన్సులు, లేఔట్, హౌజ్ టాక్స్ అస్సెస్మెంట్ సంబంధించిన దరఖాస్తులు సిటిజన్ నియమావళి క్రమము పెండింగులో లేకుండా జారి చేయవలెను అని సూచించారు. పంచాయతీ అభివృద్ధి సూచిక సంబంధించిన ఆన్లైన్ మొత్తం రేపటి వరకు ఆన్లైన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయము 7 గంటల నుండి 9 గంటల లోపు డి.ఎస్.ఆర్ హాజరు నమోదు కావాలి యాప్ నందు వచ్చినా పనులు మొత్తం కూడా చేపించి వాటి యొక్క చాయా చిత్రాలను యాప్ నందు నమోదు చేయాలి అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి (మండల స్పెషల్ ఆఫీసర్) వీర బుచ్చయ్య ఎం.పి.డి.వో జోగం రాజు పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటరులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాలు పశువులకు రక్షణ

**పరిశీలించిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్**



**గొల్లపల్లిప్రభాతవార్త :** జాతీయ పశువ్యాదుల నివారణ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్‌పల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.జిల్లాపశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్,జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్‌లు తనిఖీ చేశారు.వ్యాక్సినేషన్ విధానాన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్లోడింగ్‌పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 15 నుండి ఏప్రిల్ 13 వరకు చేపట్టామని గొల్లపల్లి మండలంలో మూడు పశువైద్య బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు.వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలిచ్చేందుకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పశువైద్య సిబ్బంది 3 నెలల వయస్సు పైబడిన పశువులన్నింటికీ ఉచితంగా టీకాలు ఇస్తారని చెప్పారు.పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని,ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో,కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక,నడవలేక, నీరసిస్తాయన్నారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పడిపోతుందన్నారు.వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణిస్తాయన్నారు.పశువుకు టీకాలు వేసి చెవి పోగు వేసి పశువులు,వాటి యజమాని వివరాలను సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు.పశు పోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి రవీందర్,చిల్వాకోడూర్ సబ్ సెంటర్ మధుమోహన్, మతీన్, సంధ్య, రవీందర్, శ్రీకాంత్, నర్సయ్య, నిశాంత్, శంకరమ్మలు పాల్గొన్నారు.

# దేశం కోసం... ధర్మం కోసం... బిజెపిని గెలిపించండి

**- నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిని చేయండి**
**- పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్**
**- ప్రజలను మోసం చేసే రాహుల్ గాంధీ పార్టీ ప్రధాని అయ్యే అవకాశాలు లేవు**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశం కోసం... ధర్మం కోసం... జాతి ఐక్యత కోసం భారతీయ జనతా పార్టీని ఓటు వేసి గెలిపించాలని, నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని చేయాలని ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి కుటుంబం ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం ఏర్పడిన 60 సంవత్సరాల్లో 20 సంవత్సరాలు జి.వెంకటస్వామి, వెంకటస్వామి కుమారులు వివేక్ ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించారని, ఇప్పుడు వెంకటస్వామి మనువడు వంశీకృష్ణ ఎంపీ అవడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌కు చెందిన వీరు స్థానికేతరులుగా ఉండి చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో కార్మికులను, కర్షకులను మోసం చేస్తూ అనేక సార్లు స్థానికేతరులు అయినప్పటికీ అమాయక ప్రజలకు డబ్బు ఎరగా చూపి, అధికారం తోటి లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. 20 సంవత్సరాలు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా ఉన్న వెంకటస్వామి, ఆయన కుటుంబీకులు ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేదని ఆయన తెల్చి చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ ఏరియాలో రాజకీయంగా, సామాజికంగా వెంకటస్వామి కుటుంబం దోపిడీ చేస్తుందని, ఈ దోపిడీని ఎదుర్కొనేందుకు దళిత జాతి ఐక్యం కావాలని ఆయన కోరారు. ఎస్సీలలో కేవలం మాల సామాజిక వర్గానికే ఇప్పటి వరకు జరిగిన 18 పర్యాయాల ఎన్నికల్లో మాల వారే ప్రాతినిధ్యం వహించారని, అందరూ స్థానికేతరులే అని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. స్థానికుడినైనా తాను ఒక అణగారిన దళిత జాతిలో పుట్టానని, తన తండ్రి సింగరేణి కార్మికునిగా పని చేశాడని, సింగరేణి కార్మికుని బిడ్డనైనా తనకు సింగరేణి కార్మిక వర్గం ఈసారి మద్దతు పలకాలని కోరారు. అన్నదమ్ములు చెన్నూరు, బెల్లంపల్లిలో ఎమ్మెల్యేలుగా ఉండి, వారి కొడుకు ఎంపీగా ఉండటం ఇది రాజకీయ అత్యాశని, వీరి కుటుంబ పాలనను ఎస్సీ రిజర్వేషన్ల పేరుతో వీరు అనుభవిస్తున్న అనుభవాన్ని ఎదుర్కొనేందుకు సబ్బండ జాతి ఐక్యమై వెంకటస్వామి కుటుంబాన్ని తరిమికొట్టాలని అన్నారు. అప్పుడే ఈ ప్రాంతంలోని నాయకులకు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. వివేక్ తనపై అవాక్కులు చెవాక్కులు మాట్లాడుతున్నాడని, వివేక్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 20 సంవత్సరాలు ఈ ప్రాంతంలో ఉన్న వెంకటస్వామి కుటుంబం ఒక్క నవోదయ స్కూల్ గానీ, కేంద్రీయ విద్యాలయాలు గానీ తీసుకు రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. తాను అంబేద్కర్ వారసునిగా, నరేంద్ర మోడీకి తమ్మునిగా దేశాన్ని ఐక్యత చేయడం కోసం ఈసారి పెద్దపల్లి ప్రజల పక్షాన తనను ఆశీర్వదించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో బలహీన పడిందని, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశాలు అసలే లేవని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అమలు కాని గ్యారెంటీలను వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారని, ప్రజలు వారిపై తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైందని, ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశంలో ప్రధాన మంత్రి ఎవరు గెలుస్తారో... ఏ పార్టీ అధికారంలో ఉంటుందనే ప్రజలు ఆలోచిస్తారని, గత పది సంవత్సరాల కాలంగా నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుతున్నారని ప్రజలు దీన్ని గమనిస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగాప్రజలు నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలోని ప్రజలందరూ కూడా బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు ఓటు వేసి నరేంద్ర మోడీని ముచ్చటగా మూడవసారి ప్రధానిగా గెలిపించి, మరింత అభివృద్ధికి దోహద పడాలని ఆయన సూచించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, పర్వతాలు, బల్మూరి వనిత, సోమారపు లావణ్య, కందుల సంధ్యారాణి, కాసిపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, కోమళ్ల మహేష్, బల్మూరి అమరేందర్ రావు, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, జక్కుల నరహరి, కోమళ్ల పురుషోత్తం తదితరులున్నారు.

**మంత్రి శ్రీధర్‌బాబు**

# సహకారంతో మార్కెట్‌ను ఆధునీకరిస్తాం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్‌ను ఆధునీకరించి ఆదర్శమార్కెట్‌గా మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో తీర్చిదిద్దుతామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని కూరగాయల మార్కెట్‌ను నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్లో విక్రయాలు చేసుకునే వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాన్‌వెజ్ మార్కెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూరగాయలు రిటేల్‌గా విక్రయించుకునే వారు హోల్‌సేల్ వ్యాపారస్తులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు హోల్‌సేల్ మార్కెట్‌తో పాటు రోజంతా రిటైలేగా అమ్ముతున్నారని దీనితో తమకు ఇబ్బందులు అవుతున్నాయని వారు చైర్‌పర్సన్ దృష్టికితీసుక వచ్చారు. హల్‌సేల్ విక్రాలు చేసేవారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వారి హామీ ఇచ్చారు. అదేవిధంగా నాన్‌వెజ్ మార్కెట్‌లో వీధిదీపాలు లేక రాత్రి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ మంథని కూరగాయల మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ముందుకు పోతామని ఆమె అన్నారు. ప్రసుతం ఉన్న మార్కెట్ పూర్తిస్థాయిలో సౌకర్యవంతంగా లేదని దీనిని ఆధునీకరిస్తామన్నారు. నాన్‌వెజ్ మార్కెట్ మార్కెట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేవిధంగా చూస్తామన్నారు. ప్రస్తుతం మార్కెట్ రోడ్డులో రోడ్డుపైన వి క్రయాలు చేసేవారు లోపలికి దుకాణాలు పెట్టుకోవాలని వాహనాలు వెళ్లటానికి ఇబ్బందులుగా ఉన్నాయని ఆమె సూచించారు. రోడ్డుపైన దుకాణాలు పెట్టడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో మార్కెట్‌ను ఆధునీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీపతి బానయ్య, డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు అందరి బాధ్యత

**స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్‌మోహన్**



**జగిత్యాల టౌన్‌ప్రభాతవార్త :** ఓటు హక్కు అందరి బాధ్యతగా గుర్తించాలని స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్‌మోహన్ అన్నారు.శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమావేశ హాలులో సీనియర్ సిటిజెన్లకు లోకసభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వయోధికులకు ఓటు హక్కు అవగాహన కల్పించిన,వృద్ధుల సంరక్షణ కేసుల పరిష్కారం కోసం కృషి చేసిన 36 మంది సీనియర్ సిటిజెన్స్ ప్రతినిదులను,స్వీప్ ఎన్నికల అధినేత మదన్‌మోహన్,జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అధికారులు సన్మానించారు.అనంతరం స్వీప్ అసిస్టెంట్ జిల్లా అధికారి మాట్లాడుతూ సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలపాల్సిన బాధ్యత సీనియర్ సిటిజెన్లపై ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో 85 ఏళ్ల నిండిన వయోధికులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని,వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్‌కు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా,డివిజన్,మండల,గ్రామ కేంద్రాల్లో ఓటింగ్‌పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.అసోసియేషన్ ప్రతినిధులు గత అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్ల వృద్ధులు 100 శాతం ఇంటి నుంచే ఓటుకు కృషి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బాశివానందం, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్, ఫీల్డ్ అధికారి కొండయ్య,సూపరింటెండెంట్ చంద్రమోహన్,వివిధ మండలాల, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వర్ణరథంపై.. శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు

**- శరణుఘోషతో.. మారుమ్రోగిన పూరవీధులు**
**- జెండా ఊపి రథయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్**
**- రథాన్ని నడిపిన బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అపరశబరిమలైగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర (శివాలయం) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సర్వంగా సుందరంగా సప్తవర్ణ పుష్పాలతో అలంకరించిన స్వర్ణరథంపై వేదబ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిలు జెండా ఊపి రథాన్ని ప్రారంభించగా, కేరళ తంత్రి హైద్రాబాద్ అన్నోజుగూడ అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ స్వయంగా రథాన్ని నడిపారు. స్వామి వారి ఊరేగింపులో జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తరలివచ్చారు. తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య ప్రత్యేక నృత్య కళాకారిని శ్వేత బృందం ఆధ్వర్యంలో 50మందికి పైగా చిన్నారులు శాస్త్రీయ భరతనాట్య నృత్యాలు, బోనాలు, పట్టణంలో చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. శివాలయం నుండి బయలుదేరిన స్వర్ణరథం మేళాతాళాల మధ్య ముందుకు సాగగా, జమ్మికుంట పట్టణ ప్రజలు గడపగడపకు శ్రీ అయ్యప్ప స్వామికి మంచినీటి బిందెలతో, మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికి, గడప గడపకు కొబ్బరికాయలు కొట్టారు. ఎక్కడ చూసిన పట్టణంలో " ఇంటింటా అయ్యప్ప - ఊరంతా అయ్యప్ప 25 వసంతాలు " అన్న నినాదంతో పట్టణ ప్రజలు స్వాగతం పలికారు. మాలలు ధరించే అయ్యప్ప గురుస్వాములు అయ్యప్ప స్వామి పాటలతో నాట్యాలు చేసారు. పేటతుల్లి ఆడారు. ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.. అన్న శరణుఘోషతో జమ్మికుంట పట్టణ పురవీదులు పిక్కటిల్లాయి. ఎక్కడ చూసిన అయ్యప్ప స్వామి నామస్మరణతో జమ్మికుంట పట్టణంలో శివాలయం, గాంధీచౌక్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పాత అంబేద్కర్ చౌక్, మోత్కులగూడెం చౌరస్తా మీదుగా స్వర్ణరథం ఉదయం 8.15 ని॥ల నుండి మధ్యాహ్నాం 2.30గంటల వరకు రథయాత్ర కొనసాగింది. రథయాత్రలో జానపద కళాకారుల మహిళా బృందాలు తలపై బోనాలు పెట్టుకుని వాళ్ల చేసిన నృత్యాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ గిన్నిస్ బుక్ రికార్డ్ నృత్య దర్శకురాలు సంధ్య శిష్య బృందం చేసిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు పట్టణంలో ఆబాలగోపాలన్ని సృష్టించాయి. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు దేవాలయాల చైర్మన్లు, పట్టణ ప్రముఖులు 7గంటల పాటు రథయాత్రలో కొనసాగారు. అనంతరం కళాబృందాలకు, నృత్య కళాకారులకు బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ, ఆలయ చైర్మన్ సరిమల్లె జయేందర్, మామిడాల మనోహర్ గురుస్వామిల చేతుల మీదుగా సన్మానాలు చేసి మెమెంటోలు అందజేసారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ రథయాత్రలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ, కేరళ నుండి వచ్చిన రాజేష్‌నంబుద్రి, ప్రేమ్ నారాయణ్, మహేష్ శివాజీ, అయ్యప్ప దీక్షలో ఉన్న ఎల్లారెడ్డి గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముక్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్, గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సామాల వెంకట్, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివ గురుస్వామి, వేణు గురుస్వామి, బొల్లం తిరుపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, దాసు గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామి, ముక్క జితేందర్‌గుప్తా, అయిత యుగేందర్, ప్రకాష్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.ఆర్.వి నర్సయ్యలతో పాటు వెయ్యిమందికిపైగా రథయాత్రలో పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ విద్యార్థులకు జాతీయ స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో ర్యాంకులు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఒఎంఎన్ అకాడమి వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన పి.మయాంక్ రెడ్డి, ఎ.విహాన్ కృష్ణ 3వ తరగతి, రహమాన్, ఆరాధ్య, క్రిషిక్ ప్రిన్స్ 4వ తరగతి, తదితర విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా బహుమతులను గెలుచుకున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ స్థాయిలో బహుమతులు సాధించిన సందర్భంగా నిర్వహింపబడినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యార్థులందరికీ గణిత శాస్త్రంలోని పలు సంస్కరణలను తెలపాలని, గొప్ప వ్యక్తి శ్రీనివాస రామానుజన్, వారు తెలుపబడిన సూత్రాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని అన్నారు. విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, నిర్వహణ బృందం పాల్గొన్నారు.

# సాటి మనిషిని ప్రేమిస్తూ పేద వాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలి

**- దావత్ ఎ ఇఫ్తార్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మన జీవితాలను మనవతా విలువలతో గడపాలనేదే సర్వ మతాలు బోధించే అంశమని, మార్గాలు వేరైనప్పటికీ మనందరి లక్ష్యం ఒకటేనని, సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దావత్ ఎ ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం 3అంశాలను బోధిస్తుందని, మనలో ఉన్న కోపాన్ని తగ్గించుకొని సహనాన్ని పెంచుకోవాలని, తప్పులను సాహసంగా ఎదిరించడం, బయట తప్పులనే కాకుండా మన లోపల మనం చేసే తప్పులను సైతం గుర్తించి వాటిని ఎదిరించి మన లోపాలను సరి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, ఇతర యూనియన్ల నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మహమ్మద్ మేరాజ్ మహమూద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, టిజిఓ, టిఎన్‌జిఓ, టిఆర్ ఈఎస్ఎ, ఎంఈడబ్ల్యూఎ యూనియన్ ప్రతినిధులు, మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ మొహిుద్దీన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎండి.వజహత్ అలీ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులున్నారు.



# నీటి ఎద్దడి తట్టుకునే విధంగా భూగర్భ జలాలను కాపాడాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జ్యోతి నగర్‌లో శుక్రవారం సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం-2024 సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రతిజ్ఞ చేసి, మహిళలకు నీటి విలువలను తెలియజేస్తూ భారతదేశంలో ఏర్పడుతున్న నీటి కొరతను తెలియపరచి నీటిని వృధా చేయకుండా కాపాడుకునే విధంగా రూఫ్ వాటర్ సేవింగ్, ఇంకుడు గుంతల యొక్క విలువలను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భూగర్భ జల శాఖ అధికారిని శైలశ్రీ మల్లిక, హైడ్రాలజిస్ట్ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ వెల్ఫేర్ అధ్యక్షులు రాజ్‌కమల్ మాట్లాడుతూ.. నీటి ఎద్దడి తట్టుకునే విధంగా భూగర్భ జలాలను కాపాడాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆప్తమిత్ర ఎన్జీవో కనకరాజు సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రే పావని రవి, శాతవాహన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ప్రకాష్ రావు, భూగర్భ జల రక్షకులు చిందం శ్రీనివాస్, భూగర్భ జల శాఖ ఫౌజియ హుమ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలాచర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని పట్టణ కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సిఆర్‌పిఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మినగర్, రమేష్ నగర్, తిలక్ నగర్, పరుశరామ్ నగర్, జవహార్ లాల్ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టు దగ్గర జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాకా బందీ, వాహనాల తనికీలు నిర్వహించడం జరుగుతుందని సిపి తెలిపారు. పెద్దపల్లి డిసిపి చేతన, అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్‌లు ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, లింగమూర్తి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



# ఇచ్చిన హామీలను మరచిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఎన్నికల్లో చెప్పిన విధంగా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని హుజురాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. హన్మకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో మానస అనే మహిళలకు పాప పుట్టిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తనని చూడడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ మండలంలోని 62 మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అధికారులు, గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా లక్ష రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా పెండ్లి అయినా ప్రతి ఆడబిడ్డకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గత ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష 116 రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామని కేవలం చెక్కు మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటి ప్రభుత్వం కేసీఆర్ కిట్ ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకపోవడం ఏంటని అన్నారు. ప్రజలకు మేలయ్యే విధంగా పథకాల అమలు చేయాలని కానీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించకుండా లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దని అన్నారు. ఇప్పటికైనా వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కళ్యాణ లక్ష్మి



పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు లక్ష 116 తో పాటు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పాడి కౌశిక్ రెడ్డి పలు వివాహాలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ హామీ కూలీలకు కనీస వేతనం పొందే విధంగా ప్రోత్సహించాలి : ఎంపిడివో

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని కానిపర్తి, దేశరాజ్‌పల్లి, కన్నూరు, గుండేడు, మర్రిపల్లి గూడెం, వంగపల్లి, పంగిడిపల్లి, గ్రామపంచాయతీల నర్సరీలను, ఉపాధీ హామీ పనులను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నర్సరీ యందు మౌళిక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రతి నర్సరీ నందు నూటికి నూరు శాతం జర్మినేషన్ ఉండే విధంగా చూడాలని సూచించారు. గృహ అవసరాల నిమిత్తం పెంచే పూల, పండ్ల మొక్కలతో పాటు రోడ్డుకి ఇరువైపులా నాటే మొక్కలు కూడా తప్పనిసరిగా పెంచాలని అన్నారు. ప్రతి నర్సరీలో సీతాఫలం, బొప్పాయి, కరివేపాకు, చింత మొదలైన మొక్కలను నర్సరీ నందు పెంచాలని అన్నారు. ఏప్రిల్ 1వ తేది నుండి ప్రతి గ్రామంలో తప్పనిసరిగా 250 మంది కూలీలకు ఉపాధీ పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఏపివో రమేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలి : శాసన సభ్యులు పాడి కౌశిక్



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని గుంటూరుపల్లి, దేశరాజుపల్లి గ్రామాలలో శ్రీ ఆంజనేయ స్వామి, భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో బాగుండాలని వేడుకున్నారు. గుంటూరుపల్లి, పిట్టలపల్లి గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమం సందర్భంగా 30వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరుపల్లి గ్రామస్థులు హరి శ్రీనివాస్, నర్సింగరావు, రత్తయ్య, సుధాకర్, సురేష్, సత్యం, సుధాకర్‌రావు, పుల్లారావు, సుదర్శన్, వీరభద్రరావు, మండల నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మారేపల్లి నవీన్, మాజీ సర్పంచ్ దాసరి రవి, ఎంపిటిసి శైలజ నాగేందర్, గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గోజు సదయ్య, సీనియర్ నాయకులు పోతనబోయిన రాజ్ కుమార్, దాసరి శ్రీను, సురేష్, తాళ్ళపల్లి సమ్మయ్య, మర్రిపల్లి సమ్మయ్య, దాసరి ధనకర్, తుమికి రాము, తునికి కృష్ణ, ఎడ్ల సంపత్, మహమ్మద్ పాషా, సముద్రాల శ్రీను, ఎడ్ల చంద్ర మొగిళి, సురవు సదయ్య, రొంటాల మన్వేష్ చంద్ర, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు కేటాయించాలి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ కోరారు. రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారు పలు విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకవెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీకి వెన్నంటి ఉండి అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ నామినేటేడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వాలని వారు మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. కొంతమంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి స్వలాభం, స్వార్థం కోసం ఇతర పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు ఎలాంటి నామినేటేడ్ పదవులు కానీ పార్టీ పదువులు కానీ కేటాయించవద్దని వారు కోరారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ జెండా మూసి కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి నామినేటేడ్ పదువులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## ఈనెల 31 వరకు పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలి..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్ల పన్నుల వసూళ్ళు ఈనెల మార్చి 31 వ తేది వరకు 100 శాతం వసూలు చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ భాస్కర్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 84 శాతం వసూళ్ళు పూర్తి చేశారని, మిగిలిన మొత్తం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే జమ్మికుంట మున్సిపాలిటీ ముందుండాలని, అలా ముందుండాలంటే దానికి పూర్తిగా మీరు వసూలు చేసే పన్నులు ద్వారానే సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈనెల 31 వరకు ఉన్న 90 శాతం రిబేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మహేష్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడురులో ప్రత్యేక పశు వైద్య శిబిరం



**కమలాపూర్, ప్రభాత వార్త:**

వరంగల్ మామునూర్ క్యాంప్ పశు వైద్య కళాశాల వైద్య నిపుణులు ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ఏడు రోజుల పశు ప్రత్యేక వైద్య శిబిరం, జాతీయ పశు వ్యాధీ నివారణ టీకాల కార్యక్రమంను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శుక్రవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో పశు ప్రత్యేక వైద్యశిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ టీం లీడర్ సంపత్ మాట్లాడుతూ మామునూరు పశు వైద్య కళాశాల తరపున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక పశు వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని అన్నారు. పశు సంపదను కాపాడేందుకే టీకాలు పశు వైద్య నిపుణులు గాలికుంటు వ్యాధీ నివారణకు టీకాలు వేస్తున్నామని ఎన్ఎస్ఎస్ టీమ్ లీడర్ సంపత్ అన్నారు. ఇందులో భాగంగా జీవాలకు వచ్చే గాలికుంటు వ్యాధీపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మామూనూరు క్యాంప్ వైద్య కళాశాల 30 మంది నిపుణులు, 20 మంది సిబ్బంది పాల్గొని ప్రత్యేక పశు వైద్య శిబిరంను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎన్ఎస్ఎస్ టీం లీడర్ సంపత్, మామూనూరు క్యాంపు వైద్య కళాశాల నిపుణులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడివో బాబు..

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని కన్నూరు వంగపల్లి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సందర్శించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడివో బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులతో వారి యొక్క భోజనానికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్శనలో కన్నూరు, వంగపల్లి పాఠశాల, అంగన్‌వాడీకి సంబంధించిన మధ్యాహ్న భోజనంలో వడ్డించే ఆహార పదార్థాలను చూసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఏపివో రమేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పేదల గుండె చప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

పేదల గుండె చప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొబ్బల శంకర్ కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. రాష్ట్రాన్ని ఆరు లక్షల 71వేల కోట్లు అప్పుల్లోకి ముంచిందని అన్నారు. 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. గల్ఫ్ దేశంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కామధేనువుగా వాడుకుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అడ్డదారిలో ఎంపీలుగా గెలవాలని చూస్తుందని, ఇప్పటికే భారీగా డబ్బులను డంప్ చేసిందని అన్నారు. ఇటీవల



కరీంనగర్‌లో దొరికిన డబ్బులే ఇందుకు నిదర్శనమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ దేశంలోని వలస కార్మికులకు క్షమా బిక్ష



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఇటీవల కువైట్ ప్రభుత్వం ప్రకటించిన కానున్ (ఆమ్నెస్టీ/క్షమాభిక్ష/కానూన్)లో భాగంగా ఎంతో మందికి శిక్ష పడకుండా తమ దేశాలకు తిరిగి వెళ్లే అవకాశం కల్పిస్తుందని, పాస్ పోర్టు కొల్పోయిన వారు ఎమర్జెన్సీ సర్టిఫికేట్ కోసం అప్లై చేసుకొని తన దేశాలకు వెళ్లాలని, అయితే అందరూ ఒకేసారి ఎంబసికి పరుగులు తీయడం వల్ల ఎంబసీ వద్ద ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందని, దేశంలో 3 బిఎల్ఎస్ సెంటర్ల ద్వారా అవసరమైన వారికి సేవలు అందిస్తున్నారని, ఈసి కోసం ఎంబసికి వెళ్లకుండా బిఎల్ఎస్ సెంటర్లకు వెళ్లాలని ఎంబసి సూచించిందని, ఇక్కడ రెండు మార్గాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ సెల్ నాయకులు తోట ధర్మేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

రెసిడెన్సీ గడువు ముగిసిపోయి, పాస్ పోర్టు కొల్పోయి స్వదేశానికి వెళ్లాలంటే బిఎల్ఎస్ సెంటర్ వద్దకు వెళ్లి ఈసి కోసం ఫార్మ్‌ను ఫిల్ చేసి అవసరమయ్యే డాక్యుమెంట్స్‌ను జత చేసి ఇవ్వాల్సి ఉంటుందని, ఇంతకు ముందు ఎంబసికి వెళ్లి టోకెన్ తీసుకున్న వారు ఎంబసి వారిచ్చిన టోకెన్‌లో మీకు వచ్చిన తేదీలో ఈ సెంటర్‌లను సందర్శించాలని సూచించారు. ఎమర్జెన్సీ సర్టిఫికేట్ కోసం అవసరం అయ్యే డాక్యుమెంట్ల పాస్ పోర్టు కాపీ, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, వైట్ బ్యాక్గ్రౌండ్‌తో ఉండాలని, పాస్ పోర్టు పోగొట్టుకుంటే పోలీసులకు రిపోర్టు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ, రెసిడెన్సీ ప్రూఫ్ (డ్రైవింగ్ లైసెన్స్/యుటిలిటీ బిల్/లీజ్ ఒప్పందం/మోర్టగేజ్ డీడ్/అడ్రస్ ప్రూఫ్) కావాలని తెలిపారు. ఈసీ ఫామ్‌ను సరైన వివరాలతో ఫిల్ చేయాలని, వివరాలుసరిగా లేకపోతే అప్లికేషన్ రిజెక్ట్ అయ్యే అవకాశం ఉందని, ఇంతకు ముందు ఎంబసి వద్ద టోకెన్‌లు పొందిన వారు, ఎంబసి దగ్గర ఈ ఫామ్ ఫిల్ చేసి టోకెన్లు తీసుకున్న వారు ఎంబసి చెప్పిన తేదీలలో బిఎల్ఎస్ సెంటర్‌కు వెళ్లాలని, మార్చి 21 నుంచి ఏప్రిల్ 8 దాకా టోకెన్లు బుక్ అయిపోయాయని తెలిపారు. ఎంఎసి నుంచి టోకెన్ తీసుకోని వారు బిఎల్ఎస్ సెంటర్‌ను మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల లోపు శుక్రవారం కాకుండా మిగతా అన్ని వర్కింగ్ డేస్‌లో సందర్శించి, ఈసి కోసం టోకెన్లు తీసుకోవచ్చని తెలిపారు.

రెసిడెన్సీ గడువు ముగిసిపోయి, పాస్ పోర్టు కొల్పోయి, కువైట్‌లోనే ఉండాలి అనుకుంటే ఒక వేళ మీ పాస్ పోర్టు కనుక ఎక్స్పైర్ అయిపోయి, పెనాల్టీ కట్టి కువైట్‌లోనే ఉండాలి అనుకుంటే మీ స్పాన్సర్ యొక్క సివిల్ ఐడి, అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని స్పాన్సర్ చేత సంతకం చేయించుకొని మీరు బిఎల్ఎస్ సెంటర్‌కు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. బిఎల్ఎస్ సెంటర్ అడ్రస్ కువైట్ సిటీ:3 ఫ్లోర్, జవహర్ టవర్, అలీ అల్ సలేమ్, కువైట్, జ్లీబ్ అల్ షువైక్: ఎం ఫ్లోర్, నేష్టో సూపర్ మార్కెట్ బిల్డింగ్, జ్లీబ్ అల్ షువైక్, కువైట్. ఫహాహీల్: అల్ అనౌద్ షాపింగ్ కాంప్లెక్స్, మెజ్జనిన్ ఫ్లోర్,మక్కా స్ట్రీట్, ఫహాహీల్, కువైట్. అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 965-655063060 (వాట్సప్), 965-2221128 (కాల్ సెంటర్) సందర్శించాలని ఆయన తెలిపారు.

## అవ్వ బాగున్నావా...

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలకరింపు

చందుర్తి, ప్రభాతవార్త.

అవ్వ బాగున్నావా... అంటూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి మండల కేంద్రానికి చెందిన కైరా లచ్చవ్వ అనే వృద్ధురాలిని ఆప్యాయతంగా పలకరించారు. శుక్రవారం సాయంత్రం చందుర్తి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు వచ్చిన ఆది శ్రీనివాస్



గామరాజు హోటల్‌లో ఛాయ్ తాగి మజీద్ వైపు వెళ్తుండగా, వృద్ధురాలిని ఆప్యాయతంగా నమస్కారం పెడుతూ పలకరించారు. ఈ సందర్భంగా లచ్చవ్వ ఆది శ్రీనివాస్‌ను నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని దీవించారు.

## నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శుక్రవారం ఉదయం ఎస్ఐ సిహెచ్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపిస్తూ పోలీసులను చూసి పారిపోతున్న అదే గ్రామానికి చెందిన బోరుగాయ అజయ్‌ను పట్టుకొని విచారించగా, నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకోగా, అట్టి నగదు నిందితుని ఇంట్లోనే దాచి పెట్టినట్లు చెప్పగా గ్రామస్తుల సాక్షుల సమక్షంలో 1.36లక్షల నగదును స్వాధీనం చేసుకొని, నిందితున్ని వేములవాడ కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి

మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తాం.. దళిత ఐక్య వేదిక నాయకుల హెచ్చరిక



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై అధిష్ఠానం పునరాలోచన చేయాలని దళిత ఐక్య వేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మామిడిపల్లి బాపయ్య, మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, నాయకులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 80లక్షలు, పెద్దపల్లి పార్లమెంట్‌లో 3లక్షల మంది మాదిగలున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ రిజర్వు స్థానం ధనికులు, వ్యాపారులు వెంకటస్వామి కుటుంబానికి టికెట్లు ఇవ్వడం సరికాదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలుకాంగ్రెస్‌కు అండగా నిలిచి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలను విస్మరిస్తే తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థిని మార్చి మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగలకు టికెట్ ఇవ్వకుంటే త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తామంతా మాదిగ అభ్యర్థిని స్వతంత్రంగా పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలుపుతామని, ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో కల్లెపల్లి రవి, తాళ్లపల్లి అంజయ్య, కుమ్మరి శ్రీశైలం, మోదంపల్లి సందీప్, సందీప్, రాజేందర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 42వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థ 42వ డివిజన్‌లో వివిధ రోడ్లు, డ్రైనేజీలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. అక్కడున్న డివిజన్ ప్రజలను అడిగి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇక్కడున్న ప్రజల ఇబ్బందులను గమనించి, రోడ్డు నిర్మాణం త్వరలోనే చేస్తామని చెప్పి ఇచ్చిన హామీ ప్రకారం పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీర్తి నాగరాజు, డివిజన్ ఇన్‌ఛార్జి ఆడేపు దశరథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండల కేంద్రంలో శాలివాహన జయంతి కార్యక్రమాన్ని పట్టణ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శాలివాహన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టికె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువాడు, కుమ్మర కులస్థుడు శాలివాహనుడు భారత దేశాన్ని పరిపాలించాడని అన్నారు. శాలివాహనుడు శకం భారత దేశంలో కొనసాగుతున్నదని అన్నారు. ప్రస్తుతం తెలుగు క్యాలెండర్ ప్రకారం శాలివాహన శకం కొనసాగుతున్నదని టికె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నల్లవెల్లి ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి టికె.రమేష్, పట్టణ కుమ్మర సంఘం నాయకులు టికె.సత్యనారాయణ, నాంపల్లి రవీందర్, విజ్జగిరి తిరుపతి, టికె.సతీష్, విజ్జగిరి సంజీవ్, టికె.వెంకటేష్ తదితరులున్నారు.

## ఓసిపి 3 స్టోర్‌లో తనిఖీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 స్టోర్‌లో జిఎం స్టోర్స్ మాచరయ్య శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్టోర్స్ నిర్వహణ



వివరాలను తెలుసుకొని, స్టోర్‌లో స్క్రాప్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, డిజిఎం ఓసిపి 3 స్టోర్స్ రామకృష్ణ, ఆర్జీ 1 ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

చొప్పదండి వార్త

# సంఘ సభ్యులు సహకార సంఘంలో ఎరువులు కొనుగోలు చేయాలి

- లాభాల నుండి సంఘ సభ్యులకు 10% డివిడెంట్
- సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 73వ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘ కార్యాలయంలో అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతి రెడ్డి 2022-23 సంవత్సరం యొక్క ఆడిట్ నివేదికను ఆదాయ వ్యయములను జమ ఖర్చులను సంఘ సభ్యులకు తెలిపారు. అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం 2022-23 సంవత్సరానికి 1,57,00,000 లక్షల నికర లాభం ఆర్జించిందని ఇందుకు సహకరించిన రైతులకు సంఘ ఉద్యోగులకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం వచ్చిన లాభాల నుండి సంఘ సభ్యులకు 10% డివిడెంట్ చెల్లిస్తామని తెలిపారు. ప్రతి రైతు సంఘంలో ఎరువులు, పురుగు మందులు, పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున 13 మందికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, రెవెల్లి బాలయ్య, మంగలారపు మల్లారెడ్డి, లంబు



రాజిరెడ్డి, నాంపెల్లి మల్లయ్య, కోన్న తిరుపతిరెడ్డి, బండారి కొమురయ్య, సత్తు నర్సయ్య, దుర్గం పద్మ, మాజీ సంఘం అధ్యక్షులుకోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గంటి మల్లయ్య, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ డిసిఐ ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం విలాస్ రెడ్డి, గుర్రం నందిరెడ్డి, అన్నాడి జగన్‌మోహన్‌రెడ్డి, సంఘ సభ్యులు రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకుంట మాజీ సర్పంచ్ మృతి



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిదిలోని చాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడ్ల రాజయ్య అనారోగ్యంతో మృతిచెందినట్లు పలువురు గ్రామస్తులుతెలిపారు. ఆయన గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఆయన సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉండి అభివృద్ధి పనులు చేశారని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతి పట్ల గ్రామానికి, మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు

## శ్రీ శ్రీనివాసాంజనేయ శ్రీరామ మందిరం దేవాలయాల హుండీ లెక్కింపు



జగిత్యాల అర్జున్,ప్రభాతవార్త : శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయం,మార్కెట్ జగిత్యాల హుండీ లెక్కింపు తేది 22.03.2024 ఉదయం 11.00 గంటలకు లెక్కించారు.రూ. 2,29,140/- ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పి.వేణుగోపాల్ తెలిపారు.ఈ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్,ఆలయ ఈవో పి.వేణుగోపాల్,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ లవకుమార్,రాజు,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.శ్రీరామ్ మందిర్,జగిత్యాల జిల్లా హుండీ లెక్కింపు శుక్రవారం 10 గంటలకు లెక్కించారు.రూ.28,552 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పి.వేణుగోపాల్ తెలిపారు.ఈ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్,ఆలయ ఈవోపి వేణుగోపాల్,సిరిసిల్ల రాజేందర్‌శర్మ,రుద్రంగి రాఘవ్‌శర్మ,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త : బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించారు.అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు,నిత్యహోమం నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది.



## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన



చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, సీతారాంపూర్ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన, గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసనలు, అక్షరాభ్యాసాల కార్యక్రమం వేడుకలాగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజశ్రీ, ఇందిర గార్లు మాట్లాడుతూ గర్భిణీగా అయినప్పటి నుండి అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, బిడ్డ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు శిశువు పట్టి ఇవ్వాలని, బిడ్డకు ఆరు నెలలు నిండగానే తల్లిపాలతో బాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని, బిడ్డ వయస్సు పెరుగుతున్న కొద్దీ ఆహారం మోతాదు పెంచుతూ రెండు సంవత్సరములు వచ్చే వరకు తల్లి పాలు కచ్చితంగా కొనసాగించాలని వారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాలకు చెందిన పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన ర్యాలీ



గొల్లపల్లి,ప్రభాతవార్త : మండలంలోని అగ్గిమల్లలో తహశీల్దార్ జమీర్ గ్రామస్తులతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ జమీర్ గ్రామంలోని పోలింగ్ బూతులు 213, 214 లను పరిశీలించారు.గ్రామంలో ఓటింగ్ శాతం పెంచుటకై గ్రామస్తులతో కలిసి ఓటు హక్కు,ఓటు వినియోగంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఓటు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహశీల్దార్ జమీర్ కోరారు.గ్రామస్తులతో,యువకులతో నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు.ఓటు హక్కు ప్రాథమిక బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ రవీందర్‌రావు,పంచాయతీ కార్యదర్శి నక్క లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్ దొనకొండ లక్ష్మి,ఆశా వర్కర్లు,గ్రామస్తులు,కొక్కు ఆంజనేయులు,ఎల్లయ్య,మహిళా సంఘాల ప్రతినిధులు,యువకులు,సిబ్బంది నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసనను నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని 1,2,3 అంగన్‌వాడి సెంటర్లలో అన్నప్రాసన నిర్వహించగా డా. రవినాయక్ హజరై మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని తప్పకుండా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎం. విజయ, బి. సుశీల, బి. రేణుక, ఆశాలు, కె. కాంత, బి. కనుకమ్మ, ఎఎన్ఎం టి లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి కెనాల్‌లో గుర్తు తెలియని మహిళా మృతదేహం



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి కాలువలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైంది. ఈ మేరకు ఎస్ఆర్ఎస్పి కాలువపైలస్కర్‌గా పనిచేస్తున్న బద్దెనపల్లి కనుకయ్య పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఆర్ఎస్పి కెనాల్ వెంట డ్యూటీలో భాగంగా అతను శివారులోని మర్లవాడ వద్దకు చేరుకోగా ఎస్ఆర్ఎస్పి మేన్ కెనాల్‌కు డి 86 రెగ్యులేటర్ వద్దకు రాగా, రెగ్యులేటర్‌వద్ద కొన్ని నిళ్లు ఉండి చెత్తలో ఒక శవం కన్పించింది. ఆ శవాన్ని మహిళాగా గుర్తించారు సుమారు వయస్సు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని తెలిపారు. శవం మొత్తం కుల్లిపోయి ఉబ్బిపోయి గుర్తు పట్టలేని స్థితిలో కాళ్లు, చేతులు, వేళ్ల ఊడిపోయి ముఖం మొత్త ఉబ్బి, చర్మం మొత్తం ఊడిపోయి ఉన్నది. ఆడమనిషి శవంపై మెరున్ కలర్ గల దానిపై డిజన్ గల ఫుల్ టాప్, మెడలో గోదుమ కలర్ మన్ని ఉన్నట్లు తెలిపారు. సుమారు వారం రోజుల క్రిందట కెనాల్‌లో పడిపోయినట్లు తెలిపారు. చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ గడ్డం వంశీకృష్ణను నియమించిన సందర్భంగా స్వీట్లు పంపిణీ



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను నియమించిన సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. అధిష్టానానికి వారి నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకి,ప్రభుత్వ చీఫ్ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదాస్ విజయ్,పాటకుల కొమురయ్య,పాటకుల రామయ్య,చిదురు వెంకటనర్సు, చింతమల్ల రాములు,చిదురు శేఖర్,చింతమల్ల వీరయ్య,పోచయ్య, కాంతయ్య,లక్ష్మణ్, సతీష్,భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో వుక్రవారం స్వామివారికి సేవా కాలం, విశ్వకేశవారాధన, వాసుదేవా పుణ్యవచనం, గరుడ ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, పుర్ణాహుతి, బెరి తాండవం కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే స్వామివారికి పుట్ట బంగారం తీసుకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఆలయంలో ఉదయం 11.45 గంటలకు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు.

## శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



ముస్తాబాద్, ప్రభాతవార్త:

ముస్తాబాద్ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ముందుగా శాలివాహన చక్రవర్తి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొట్టమొదటి తెలుగు చక్రవర్తిగా గౌతమీ పుత్ర శాతకర్ణిగా ప్రసిద్ధి చెందాడని, నవ శక సృష్టికర్త ప్రథమ ఆంధ్ర మహాపాలకుడు ఈయన శేషుని అనుగ్రహంతో అయోధ్యలో కుమ్మరి ఇంట్లో జన్మించాడని, ఈయన శాలివాహన కుటుంబంలో జన్మించడం వారి అదృష్టంగా భావించారని అన్నారు. ప్రభుత్వం 1076 జీవోను అమలు చేయాలనికోరారు. శాలివాహన చక్రవర్తి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, కుమ్మర్ల కొరకై ప్రభుత్వం చేయూతనివ్వాలని, అలాగే చట్ట సభల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. అలాగే కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘసభ్యులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ స్థాయి పోటీల్లో గాయత్రి విద్యార్థులు




పెద్దపల్లి, ప్రభాతవార్త

శాతవాహన యూనివర్శిటీ కామర్స్, బిజెనెస్ మెనేజ్మెంట్ బిల్డింగ్ ఆవరణలో గురువారం నిర్వహించిన యూనివర్శిటీ స్థాయి మెనేజ్మెంట్ మీట్ శాతావాహన ఆరోహణ 2024 కార్యక్రమంలో స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన బిబిఎ విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో బిబిఎ సెకండ్ సెమ్ విద్యార్థులు పి.అంజలి, జి.కావ్య, ఎం.రవిత్రేనీ, పి.మౌనిక, జె.రోహిత ఆడ్ మేకింగ్‌లో ద్వితీయ స్థానాన్ని కైసవం చేసుకున్నారు. కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం కల్పిస్తున్నామని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్, లెక్చరర్స్ విద్యార్థులను అభినందించారు.

## బిజెపి దళిత మోర్చ పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా పల్లె సదానందం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిజెపి దళిత మోర్చ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా పల్లె సదానందం ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డాక్టర్ బి.ఉమాశంకర్ నియామకపు ఉత్తర్వులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాటడుతూ 30 ఏళ్లుగా నిబద్ధతతో, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థి దశలో ఎబివిపిలో, యువకుడిగా బిజెవైఎం విభాగంలో చురుకుగా వ్యవహరించి, పార్టీ ఇచ్చిన అన్ని పిలుపులను విజయవంతం చేయడంలో కృషి చేసినట్లు వివరించారు. తను చేసిన సేవలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజక వర్గాన్ని కైవసం చేసుకునేలా దూసుకుపోతామని ధీమా వ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని దళిత జాతి ఓట్లను బిజెపికి వేయించేలా పాటుపడతామని తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు ఎంపిక



పెద్దపల్లి, ప్రభాతవార్త.

మార్చి 13న గోదావరిఖనిలోని డిగ్రీ, పిజి కళాశాలలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 22, 23వ తేదీల్లో భువనగిరి జిల్లా, ఆలేరు ఇండోర్ క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు గడ్డం చంద్ర మహీధర్, శివ తరుణ్, వినయ్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థులను అభినందించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ఎంపిక చేస్తూ ప్రకటించింది. స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గంలో కాకా కుటుంబానికి ఎంతో గుర్తింపు ఉంది. స్వర్గీయ గడ్డం వెంకటస్వామి పలు మార్లు పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారు. అంతేగాకుండా ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కూడా పెద్దపల్లి ఎంపీగా గతంలో ఎన్నికయ్యారు. ఇప్పుడు అదే కాకా కుటుంబం నుంచి గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థిగా ఖరారు చేస్తూ ప్రకటించింది. కాగా తనను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రులు శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులకు పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ వార్త



**వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్**

## రాంపూర్ లో అక్రమ మద్యం పట్టివేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం అమ్మకాల నిర్వహిస్తున్నారన్న సమచారం మేరకు శుక్రవారం పోలీసులు తనిఖీ చేయగా గ్రామానికి చెందిన జలయ్యా అనే వ్యక్తి వద్ద నాలుగు లీటర్ల మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

## వివాదాల్లో ఖాకీలు...

### పది మందిపై వేటు... ఎస్పీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

వేములవాడ, ప్రభాతవార్త.

పోలీసులు సివిల్ వివాదాల్లో తల దూరుస్తున్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్న తీరు మారడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదు మంది బ్లూకోట్, నలుగురు హోంగార్డులపై చర్యలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణలో పారదర్శకంగా వ్యవహరించాల్సిన కొందరు ఖాకీలు పక్కదారి పడుతున్నారు. రాజకీయ, భూమి వివాదాల్లో సెటిల్మెంట్లు చేస్తూ, ఇసుక మాఫియాతో బేరాసారాలను సాగించి పోలీసు శాఖకు మచ్చ తీసుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వస్తున్న ఆరోపణలతో శుక్రవారం ఐదు మంది బ్లూకోట్, నలుగురు హోంగార్డులు, ఒక రైటర్‌పై వేటు వేశారు. విధుల్లో అలసత్వం వహించినందుకు పది మందిపై చర్యలు చేపట్టి జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. సివిల్ వివాదాలో జోక్యం వద్దంటున్న ఎస్పీ ఆదేశాలను సైతం పక్కకు పెట్టి అలసత్వం వహించినందుకు గాను పోలీసులపై చర్యలు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్రమ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారన్న సమాచారం జిల్లా ఎస్పీకి తెలియడంతో వారిపై వేటు పడింది. జిల్లాలోని ఒకే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పది మందిపై సస్పెషన్ ఆర్డర్ రావడంతో పోలీసు వర్గాల్లో ఆందోళన నెలకొంది.

## ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్



చందుర్తి, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి, ఉపవాసాన్ని విడిపించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దీక్షలు చేపట్టడం మంచి కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి పులి రేణుక సత్యం, నాయకులు గొట్టే ప్రభాకర్, రామచంద్రం, ముస్లిం నాయకులు సలీం, బాబుమియా, హైమద్, కాసీం, ఇమామ్ సాబ్ తదితరులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### – సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, ప్రభాతవార్త.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ముందస్తుగా రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని అన్నారు. రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు లేకుండా అల్లర్లు సృష్టిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. బైండోవర్ తర్వాత ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రంగి కమలను సత్కరించిన విద్యార్థియువత



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణానికి చెందిన డాక్టర్ రంగి కమల లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్న సందర్భంగా శుక్రవారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కొండేల మారుతి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మంథని ప్రాంతానికి వన్నె తీసుకవచ్చే విధంగా డాక్టర్ రంగి కమల ఎనో ్న రచనలు పుస్తకాలు రచించారని అదేవిధంగా మంథని ప్రాంతానికి చెందిన చరిత్రను భావితరాల వారికి అందించటానికి కృషిచేస్తున్నారని అన్నారు. త్వరలో బంగారు కమలాల పేరుతో సత్కారం చేయటానికి నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలిశెట్టి రాధాకృష్ణ, కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, సీత, రామగుడు మారుతీరావు, బాపు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ



మంథని - ప్రభాతవార్త

కాం గ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన వంశీకృష్ణ పార్లమెంటు ఎన్నికల్లో సంపూర్ణసహాకారం అందించాలని కోరారు. ఆయన వెంట చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నారు.

## లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

మంథని - ప్రభాతవార్త

మంథని లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ ఆధ్వర్యంలో శుక్రవారం 35మందికి ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్‌కోసం కరీంనగర్‌లోని లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనం ద్వార తరలించారు. లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అద్యక్షుడు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో 35మందిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం కరీంనగర్‌కు తరలించారు. వీరికి ఉచిత రవాణాతోపాటు భోజన వసతి కల్పించనున్నట్లు దత్తాగౌడ్ తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేయటానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్‌చైర్మన్ లయన్ చిదుర సురేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తూము రవిందర్, లయన్ బుద్దార్థి సతీష్‌కుమార్, అబ్దుల్‌వాసి, శంషీర్ తదిరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో పోలీసులు



పాలకుర్తి, ప్రభాత వార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బసంత్ నగర్ పోలీసులు తమ విధులు నిక్కిచ్చిగా నిర్వహిస్తున్నారు. ఇటీవల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎస్ఐ ఆర్. స్వామి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ కు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆయన తన సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి గ్రామాల్లో సిసి కెమెరాల పనితీరు వివరాలు సేకరించడంతో పాటు ఇటు రాజీవ్ రహదారి పైన అటు వేమునూర్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులపై నిరంతరం నిఘా పెడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల రికార్డుల్లో ఉన్న రౌడ్ షీటర్‌లందరి వివరాలను సేకరించి వారందరిని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో ఉన్న ట్రబుల్ మాంగర్స్ వివరాలు కూడా సేకరించారు. అందరికి త్వరలో కౌన్సిలింగ్ ఇచ్చే పనుల్లో ఉన్నారు. ఉన్నతాధికారులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఎన్నికల నిబంధనలను అనుసరించి ఎవరు కూడా 50వేల రూపాయలకు మించి రవాణా చేసినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మద్యం అక్రమ రవాణా పై కూడా కన్నేసి ఉన్నట్టు ఎస్ఐ ఆర్. స్వామి పేర్కొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా చిట్ల శ్రీనివాస్



ఓదెల, ప్రభాత వార్త:

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పోత్కపల్లి ప్రెస్ క్లబ్ లో చిట్ల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, కొలిపాక శ్రీనివాస్ కు నా తోటి సహచరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ముదిరాజ్ సంఘాల అభివృద్ధి కోసం తప్పకుండా నా వంతు నేను కృషి చేస్తానని, వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరించే దిశకు తీసుకువెళ్తానని, ప్రతి సంఘ సభ్యులకు సహకరిస్తూ చేదోడు వాదోడు గా ఉంటూ ప్రతి విషయాన్ని జిల్లా స్థాయి అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చిట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ఇరవేన రాజు, అంకం శివ కుమార్, పిట్టల అంజయ్య, రేగుల తిరుపతి, ఓదెల సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య, కనుకుంట్ల సాయిలు, రాయిళ్ళ రాజేశం, జక్కుల రాకేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా డైరెక్టర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చెక్‌పోస్ట్‌ను సందర్శించిన తహాశీల్దార్

ఓదెల, ప్రభాత వార్త:

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గుంపుల గ్రామం వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను పోలీసులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం తహాశీల్దార్ బి. యాకన్న సందర్శించి వెహికిల్ చెక్ అప్ చేశారు. తహాశీల్దార్ తో డిప్యూటి తహాశీల్దార్ అనిల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## పోస్టల్ బ్యాలెట్ పై బిఎల్ఓ లకు అవగాహన



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పై శుక్రవారం బిఎల్ఓ లకు తహాశీల్దార్ బి. యాకన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ... 85 సంవత్సరాల వృద్ధులను అదే విధంగా వికలాంగులను గుర్తించి వారిని పోస్టల్ బ్యాలెట్ ఓటర్ గా గుర్తించి వారిని నెల రోజుల లోపల అప్లికేషన్ పెట్టుకునేలా చూడాలని, ఈ అప్లికేషన్ సంబంధిత బూత్ లెవల్ అధికారులకు ఇవ్వాలని తహాశీల్దార్ బి. యాకన్న సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ సిహెచ్ అనిల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, నర్సింగ రావు, రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థిగా వంశీని నియమించినందుకు స్వీట్లు పంపిణీ



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ ని నియమించినందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ... గడ్డం వంశీని పెద్దపల్లి ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీకి, సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, గాజుల శివ శంకర్, గడ్డం బన్ని, గట్టు సమ్మయ్య, అలుగువెల్లి రవీందర్, ఉప్పుల సదయ్య, పలకల కరుణాకర్ రెడ్డి, అలిగిపల్లి రవీందర్‌రెడ్డి, అలిగిపల్లి తిరుపతి రెడ్డి, ఉరుగొండ వెంకటి, ఉరుగొండ సదయ్య, తీర్థాల రాజారామ్, చింతం మొండయ్య పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలకు అందజేశామని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు చెప్పి అవి నెరవేర్చలేక పోతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఇది ప్రతి కార్యకర్తకు మంచి అవకాశం అని వారన్నారు. అదే విధంగా నేను పెద్దపల్లి నియోజకవర్గ వాస్తవ్యుడనని నన్ను ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, ఎంపిపి కునారపు రేణుక దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి, మండల వైస్ ఎంపిపి జీల తిరుపతి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపిపి రామస్వామి, డాక్టర్ సతీష్, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, తదితర గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి–ప్రభాతవార్త**

రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర్ రావు ఆదేశాల మేరకు రామగుండం –3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీకాలని లో గల క్వార్టర్ల కొరకు శుక్రవారం సెక్యూరిటి కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 32 మంది ఉద్యోగులు హాజరై, 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్జీ–3 ఎస్ఓటు జీఎం జి రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవిందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, ఏఐటీయూసి బ్రాంచ్ సెక్రెటరి ఎం రాంచంద్రారెడ్డి, ఐన్టీయూసి ఉపాధ్యక్షులు కోట రవిందర్ రెడ్డి తో పాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహెందర్, సధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్బిణీ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి

–అంగన్వాడీ టీచర్లు స్వప్న, సుమతి



**రామగిరి–ప్రభాతవార్త**

పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగ రమగిరి మండలంలోని లద్నాపూర్. బేగంపేట అంగన్వాడీ సెంటర్లో టీచర్లు స్వప్న, సుమతి ఆద్వర్యంలో సామూహిక శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్బిణీ మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళలు ప్రెగ్నెన్సి సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని అన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో ఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని. పాలు. పండ్లు, పప్పు ధాన్యాలు. గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలన్నారు. డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కోరారు. దేశానికి భవిష్యత్తైన పిల్లలను గర్బిణి హహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని గర్బిణీ మహిళలకు వారు తెలిపారు. అనంతరం గర్బిణీ మహిళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాబ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్స్ ఏర్పాటు చేశారు, ర్యాలి నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలోని రాచర్ల జూనియర్ కాలేజీ సమీపంలో ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డిపేట నుంచి రాచర్ల గొల్లపల్లి వైపు కుటుంబ సభ్యులను తీసుకొని వెళ్తుండగా బైక్ అదుపు తప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్లారెడ్డిపేటకు చెందిన చందుపట్ల లక్ష్మారెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడగా, 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 25వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవి, 21వార్డు కౌన్సిలర్ వేముల రవి, 7వార్డు కౌన్సిలర్ రెడ్డి నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజినామ చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థాం తీసుకున్నారు. కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కౌన్సిలర్లుకు పార్టీ కండువ కప్పికి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డు అబివృద్ధికి గత ప్రభుత్వం సహకరించలేదని, వార్డు అభివృద్ది పార్టీలో చేరాడం జరిగిందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే కృషి చేస్తుందని పలువురు కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. మాజి కౌన్సిలరు వెంగళ లక్ష్మినర్సు కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. 21వార్డులో కౌన్సిలర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 25వార్డు కౌన్సిలరు అధ్వర్యంలో వార్డు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, యెల్ల లక్ష్మినారయణ, కాముని వనిత, వెంకటరమణ, తిరుపతి రెడ్డి, శివ ప్రసాద్, భీమావరం శ్రీనివాస్, ప్రసాద్, అకునూరి బాల్‌రాజు, దేవయ్య, దేవదాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య..

**- అత్యచారం చేసి చంపేశారా అని అనుమానం**

**- విచారణ జరుపుతున్న పోలీసులు**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః**

ఓ మహిళ హత్యకు గురైంది. అత్యచారం జరిపి హత్యకు ఒడిగట్టారని బావిస్తున్నారు. మహిళ మృతదేహం ఉన్న గదిలో మద్యం సీసాలు ఉండడంతో మద్యం మత్తులో అత్యచారం చేసి చంపి వేసినట్లు తెలుస్తుంది. బీహర్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని అనంతనగర్‌లో బీహర్ రాష్ట్రానికి చెందిన కూలీలు అద్దెకుండే ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం భయట పడింది. వేములవాడ మండలం కొడిముంజకు చెందిన ఆలకుంట రమ (41) అనే మహిళ మృతదేహం లబ్యమైంది. దీంతో పట్టణ సిఐ రఘుపతి సంఘటన స్థలానికి చేరకుని మృతదేహన్ని పరిశీలించారు. అద్దెకు ఉన్న బీహర్ కార్మికులు పరారీలో ఉన్నారు. మద్యం మత్తులో కార్మికులు మహిళపై అత్యచారానికి పాల్పడి చంపేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని పైడిమడుగు గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో 202 గేదెలకు 4 తెల్ల పశువులకు టీకాలు వేశారు. జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధ్యర్యంలో ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహించునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రోగ్రామ్ స్పెషల్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ జి. బక్కయ్య, వెటర్నరి డాక్టర్ ధీరజ్, పూర్ణచందర్, అత్తర్ పాడి రైతులు పాల్గొన్నారు.

## పొడు భూముల కేసుల వెంటనే ఎత్తివేయాలి

–అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా కార్యదర్శి విమల



**కోనరావుపేట, ప్రభాతవార్త:**

భూమి కోసం పోరాటం చేసిన మహిళల పై పెట్టిన పొడు భూముల కేసులను వెంటనే ఎత్తి వేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో మహిళలతో సమావేశం నిర్వహించి, ఆమె మాట్లాడారు. గుంటెడు భూమి దళిత మహిళలు భూమి కోసం ఏళ్ల తరబడి పోరాటం చేస్తే, ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులు బనాయించి, ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. మహిళ సంఘ సభ్యులకు పావల వడ్డీ రుణాలు రాలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని, వాటిని వెంటనే ఎత్తివేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్యంకు బానిసైలా యువత పోటీ పరీక్షలు సిద్ధం కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు అర్హులు కాకుండా పోతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇండ్ల మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ముందు బీజేపీ ప్రజలకు మభ్యపెడుతూ ఓట్లు దండుకోవడాని వస్తుందనీ, వాటిని ప్రజలు తిప్పికొట్టాలని విమల సూచించారు. ఈ సమావేశంలో జోత్స్న, పద్మ, సుమలత, లావణ్య, రాజవ్వ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి మత్తులో పడొద్దు..

సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా...

–మంథని సీఐ ఎన్ వెంకటేశ్వర్లు

**రామగిరి–ప్రభాతవార్త**



యువత గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మంథని సీఐ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే సోషల్ మీడియాలో రెచ్చగొట్టె పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కే సందీప్ కుమార్ తో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక మాద్యమాల్లో వ్యక్తిగత దూషనలకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు, కామెంట్స్ పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు రెచ్చగొట్టె పోస్టులు పెట్టిన వారి పైన పోలీసులు నిరంతరం గమనిస్తూ ఉంటారని, అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా యువత గంజాయి మత్తులో నేరాలు చేస్తూ జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పించి అల్లర్లు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపవద్దు

ట్రాపిక్ ఎస్ ఐ రమేష్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః**



మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని ట్రాపిక్ ఎస్ఐ రమేష్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పెండింగ్ ఈ చాలన్ ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రజలు రోడ్ భద్రత ట్రాపిక్ నియమాలపై అవగాహన కల్గియుండాలని అన్నారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్, తప్పని సరిగా ధరించి వాహనాలు నడపాలని అన్నారు. వాహనంకు సంబందించి పత్రాలు బండిలో ఉంచుకోవాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగి కలిగి యిండాలని అన్నారు. తల్లి దండ్రులు మైనర్లుకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాపిక్ నిబందనలు పాటించాలని అన్నారు. ర్యాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనలు వల్ల అనార్ధలపై అవగాహన కల్పించారు.

# నిబంధనల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**
**- లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఎఆర్ఓలతో సమీక్షించిన రిటర్నింగ్ అధికారి**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిబంధనల ప్రకారం పక్కాగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాహుల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై ఎఆర్ఓలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఎఆర్ఓలు తెలియజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెరిగేలా ఓటరు అవగాహన కార్యక్రమాలను ప్రత్యే కార్యాచరణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రచార సభల నిమిత్తం వీలైనంత వరకు విద్యా సంస్థల, మైదానాలను కేటాయించవద్దని అన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరగాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా అవసరమైన అనుమతులను అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఎఆర్ఓలు అందిస్తారని తెలిపారు. సి విజిల్ యాప్ విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి ఆర్డీఓలు, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 ఏరియాలో పర్యటించిన జిఎం (సర్వే)



**రామగిరి-ప్రభాతవార్త:** రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1,ఓసిపి-2 ఉపరితల గనులను శుక్రవారం కార్పోరేట్ జీఎం(సర్వే) జైనుల్లాబుద్దీన్ సందర్శించారు.ప్రాజెక్టులలో నడుస్తున్న పనులను,అలాగే ప్రాజెక్టుల ప్రణాళిక పటాన్ని పరిశీలించారు.మొదటిసారి ఏరియాను సందర్శించినందుకు గాను జీఎం కార్యాలయం నందు సర్వే అధికారులు, ఉద్యోగులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్ రాధాకృష్ణ,కే రాజేందర్, మేనేజర్ కె వి రామారావు,ఏరియా సర్వే అధికారి డి జనార్ధన్ రెడ్డి,వివిధ గనుల సర్వే అధికారులు జివిల్ రాజు, డి యానంది శెట్టి, నారాయణ, మహేందర్,శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ దారికి మోక్షమెప్పుడు

**- నరకప్రాయంగా మారిన రహదారులు - చెడిపోయిన రోడ్లతో ప్రయాణం సాగేదెలా**
**- వాహనదారుల ఇక్కట్లు... ఆస్పత్రుల పాలౌతున్న ప్రయాణీకులు**



**మేడిపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా మేడిపల్లి మండలంలోని పలు రహదారుల స్థితిగతులు మాత్రం మారడం లేదు. పాలకులు మారుతున్నా.. రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదు. మేడిపల్లి మండలంలోని రంగాపూర్ నుండి కల్వకోట మీదుగా కాచారం వరకు రూ. 2కోట్ల 40లక్షలతో బీటీ రోడ్డు, రూ. 1కోటి 40లక్షలతో కల్వకోట బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇట్టి నిధులతో సంబంధిత కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై కంకర వేసి రోడ్డు చదును చేశారు. ఇట్టి రోడ్డు వేసి సంవత్సరం గడిచినా దానిపై తారు వేయకపోవడంతో రోడ్డు అధ్వాన్నంగా మారి కంకర తేలి రోడ్డు ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఈ చెడిపోయిన రోడ్లపై ప్రయాణం చేసే ప్రయాణీకులు, వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటూ ఆస్పత్రుల పాలౌతున్నారు. ఇట్టి రోడ్డుకు నిధులు రాకపోవడంతోనే రోడ్డుపై తారు వేయడం లేదని, ఉన్నతాధికారులు నిధులు మంజూరీ చేయిస్తే ఈ రోడ్డు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ రోడ్డుతో పాటూ కల్వకోట్ల బ్రిడ్జి సైతం 90శాతం పూర్తి అయి ఇంకా 10శాతం పని మిగిలి ఉంది. ఇట్టి రోడ్డు, బ్రిడ్జీ అందుబాటులోకి వస్తే ఈ రహదారి మీదుగా జగిత్యాల వెళ్లేందుకు సునాయాసంగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ఈ రోడ్డు నిర్మాణంపై అధికారులు స్పందించి రోడ్డు మిగిలి ఉన్న పూర్తి చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఎన్నికల నియామావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

**- సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**






**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేల అధికారుల కృషి చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో శాంతియుత వాతవరణంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్క అధికారి ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేస్తూ ఎన్నికల నియామళి ఉల్లంఘనా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ గత ఎనిన్నకలలో నేర చరిత్ర ఉన్న వారు రౌడి షీటర్ల ఎన్నికల్లో శాంతి విఘూతం కలిగించే వారి జాబిత సిద్దం చేసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు. ఎన్నికల నియామళికి విరుద్దంగా ఓటర్లను ప్రలోభారిచేలా ఎవరైన ప్రవర్తిస్తే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియామళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ అక్రమ నగదు,మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలకు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఈ విధం అయిన ప్రణాళిక సిద్దం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని అన్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్వేషాలు రెచ్చ గొట్టేలా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చిత్రాలు షేర్ చేయవద్దని యువతను కోరారు.ఈ సమావేశంలో ట్రైని ఎస్పి రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు,సిఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలు ఆరోగ్యం పట్ల

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో ఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం ఆరోగ్యవంతంగా ఉంటూ డాక్టర్లు సూచించే వ్యాయామాలు చేస్తే మనకు ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని అన్నారు. దేశానికి భవిష్యత్తైన పిల్లలను గర్భిణీ మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ చేతుల మీదుగా కార్యక్రమానికి వచ్చిన గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పసి పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం పోషణ వక్వాడ పక్షం సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందిచే చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.కృపాబాయి, సిడిపిఓ కవిత, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, టీచర్‌లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌ను

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పెగడపల్లి,ప్రభాతవార్త :** పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్‌స్టేషన్ పరిసరాలను రిసెప్షన్,స్టేషన్ రైటర్,ఎస్.హెచ్‌వో,రెస్ట్ రూం,లాక్‌అప్ రూం,5ఎస్ అమలు తీరును పరిశీలించారు.పోలీస్‌స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు.వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్లాగ్ మార్చి,రూట్ మార్చిలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా పిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల,రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక,సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి,ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్తులపై,రౌడీ షీటర్లపై ప్రభావితం చేసే ఎన్నికల నేరస్తులపై రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని,వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని,అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రవి,ఎస్సై రామకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

